నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
ఆదివారం | 25 ఆగస్టు 2024 | www.navatelangana.com

ఓపెన్ టెన్త్, ఇంటర్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను డిస్టిక్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1 నుంచి 10వ తరగతి వరకు చదవకుండా మధ్యలో ఆపేసిన విద్యార్థులు ఎవరైనా ఓపెన్ టెన్త్ రాసుకునే అవకాశం ఉన్నదన్నారు. అసలే చదవని వారు ఇప్పుడు ఓపెన్ టెన్త్ చదువుకోవాలంటే తహసీల్దార్ నుండి బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. అదేవిధంగా 10వ తరగతి చదివి ఆపేసిన వారు ఇప్పుడు ఓపెన్ ఇంటర్ చదవాలనువారు టెన్త్ మెమో, ఆధార్ కార్డ్, బోనఫైడ్ తీసుకొని పాఠశాలకు రావాలని వివరించారు. అప్లై చేసుకునేవారు ఆగస్టు 8వ తేదీ నుండి సెప్టెంబర్ 10 వరకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసికోని పాఠశాలలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి,అసిస్టెంట్ కోఆర్డినేటర్ మోహన్ రెడ్డి,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

నిజాయితీ చాటిన సిబ్బందిని అభినందించిన ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

నిజాయితీ చాటిన సంగారెడ్డి రూరల్ పోలీస్ సిబ్బంది మహేందర్, లక్ష్మణ్‌లను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం అభినందించారు. ఈనెల 23న ఉదయం 4:30 గంటల సమయంలో నైట్ బీట్ డ్యూటీ నిర్వహిస్తున్న పీసీ మహేందర్, హెూంగార్డ్ లక్ష్మణ్‌లు సంగారెడ్డి చౌరస్తాలోని టీవీఎస్ షో రూమ్ ముందు ఒక ఫోన్ పడి ఉండటం గమనించారు. ఆ ఐ-ఫోన్ (సుమారు రూ: 70,000) ను పోలీస్ స్టేషన్లో అప్పగించి.. యజమాని గురించి వాకాబు చేశారు. ఆ ఫోన్ సదాశివపేట మండలం ఆరూర్ గ్రామానికి చెందిన యం.మనోజ్ కుమార్‌దిగా గుర్తించారు. హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తుండగా.. తన ఫోన్ పోయిందని బాధితుడు చెప్పగా.. పోలీస్ స్టేషన్‌కు పిలిచి అతని ఫోన్ అప్పగించారు. ఈ నేపథ్యంలో నిజాయితీని చాటుతూ స్టేషన్‌లో ఫోన్ అప్పగించిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

విద్యార్థి దశ నుంచే సాంప్రదాయాలను నేర్పించడం లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థి దశ నుంచే సాంప్రదాయాలను నేర్పించడం తమ లక్ష్యం అని కృష్ణవేణి పాఠశాల ఎం.డి వేది అశోక్‌రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ రకాల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ముగ్గులు వేసి శ్రీకృష్ణుని పాదముద్రలతో, రంగవల్లులతో, పుష్ప మామిడి తోరణాలతో అలంకరించారు. చిన్నారులు గోపిక, కృష్ణుని వేషాధారణలతో నృత్య ప్రదర్శనలు చేయగా.. బాలురు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ప్రిన్సిపల్ దినేష్, వైస్ ప్రిన్సిపల్ గాజుల లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు



నవతెలంగాణ-జోగిపేట

మాదక ద్రవ్యాలతో విద్యార్థులు తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆకుల మానయ్య అన్నారు. జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై శనివారం అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల అణచివేతకు ఉక్కుపాదం మోపుతున్నదన్నారు. మాదకద్రవ్యాలను వాడడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన అనే అంశంపై ఉపాధ్యాయులు చంద్రశేఖర్ విద్యార్థులకు చక్కగా వివరించారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం త్రినాథ రావు, ఎన్ సి సి ఆఫీసర్ నరోత్తం కుమార్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ టి. రామకృష్ణ, కోశాధికారి సంతోష్, సభ్యులు ఎం. మల్లేశం, పిడి. వి బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుల రిమాండ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర అండ్ మహేంద్ర పరిశ్రమలో ఇంజక్టర్ పార్ట్‌ను దొంగలించి మహారాష్ట్రలోని పూణేలో విక్రయిస్తున్న ఇద్దరు దొంగలను పట్టుకుని రిమాండ్కు తరలించినట్టు జహీరాబాద్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పూనాకు చెందిన డ్రైవర్ విజయ్ గౌతమ్ , క్యాబ్ డ్రైవర్ అమర్ భీమ్రావు ఇద్దరూ కలిసి జహీరాబాద్ పట్టణంలోని హైదరా బాద్ లాడ్జిలో రూమ్ నెంబర్ 6ను అద్దెకు తీసుకున్నారు. అక్కడ బస చేస్తూ.. రాత్రి వేళల్లో దొంగతనానికి పాల్పడుతున్నారు. వారి కదలికలపై అనుమానం వచ్చి శనివారంమధ్యాహ్నం లాడ్జిను తనిఖీ చేయగా.. వారి వద్ద లక్షా డెబ్బై వేల నగదు లభించినట్లు తెలిపారు. అంతేకాకుండా మహేంద్ర అండ్ మహేంద్ర పరిశ్రమలో ఇంజక్టర్ పార్ట్‌ను కూడా వారు దొంగలించినట్టు నిందితులు అంగీకరించారు. దాంతో వారిని జహీరాబాద్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరిచినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న మిత్రధాబా వద్ద అందాజా 55 ఏండ్ల వయసు గల ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు జహీరాబాద్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు. మృతుడు వంకాయ రంగు టీషర్టు, నల్ల కాటన్ ప్యాంటు ధరించి ఉన్నాడని ఎస్ఐ చెప్పారు. నడుముకు ఎర్రని మొలదారం ఉందన్నారు. మృతదేహాన్ని స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో భద్రపరిచామని.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నమన్నారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపడితే జహీరాబాద్ పోలీసులను సంప్రదించాలన్నారు.

సెయింట్ ఆంథోనిస్ జూనియర్ కళాశాలలో 'ఎస్పా రేంజా'



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి సెయింట్ ఆంథోనిస్ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ ఎస్పా రేంజా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఈ. సాల్మన్ రెడ్డి పాల్గొని గతేడాది.. నీట్ జేఈఈ మెయిన్స్, ఐపి పరీక్షల్లో రాష్ట్రవ్యాప్తంగా ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు జ్ఞాపికలను, మెడల్స్‌ను అందించి అభినందించారు. ప్రస్తుత సంవత్సర విద్యార్థినులకు.. కళాశాల పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జ్ఞాపికలను అందించి అభినందించారు. భవిష్యత్తు దిశా నిర్దేశం చేశారు. ప్రిన్సిపాల్ ఈ.జ్యోతిరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను ఎలా కనబర్చాలో మెలకువల ను సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జయ బాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ విజయ కుమార్ రెడ్డి, డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ జవహర్, కోఆర్డినేటర్ కృష్ణవేణి, స్కూల్ ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వైద్య సేవలు అందకనే మా బాబు మృతి చెందాడు..



నవతెలంగాణ-సిద్దిపేట

వైద్య సేవలు అందక, వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే తమ పెద్ద కుమారుడు అయాన్ష్ (సుమారు 5 ఏళ్లు) మరణించాడని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బాలుని తల్లిదండ్రులు రాజు, రజిత, కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ముందు బయటయించి, నిరసన తెలిపారు. మృతుని తల్లిదండ్రులు, బంధువుల వివరాలు. చిన్నకోడూరు మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన రాజు, రజితల పెద్ద కుమారుడు అయాన్ష్. ఈనెల 19న జ్వరము రాగా పట్టణంలోని అశ్వత్ పిల్లల ఆసుపత్రిలో చూపించగా డాక్టర్ మనోహర్ పరిశీలించి, మందులు రాసి ఇచ్చాడు. 22న మళ్లీ జ్వరం ఎక్కువైందని ఆసుపత్రికి రాగా వైద్యులు రక్త పరీక్ష చేసి, డెంగ్యూ జ్వరం వచ్చిందని, ఆసుపత్రిలో చేర్చుకున్నారు. 22 నుంచి 23 వరకు వైద్య సేవలు సరిగా అందలేవని బాలుని తల్లిదండ్రులు ఆరోపించారు. 23న రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆసుపత్రి సిబ్బంది అయాన్ష్‌కు ఇంజక్షన్ ఇవ్వడంతో, చలి జ్వరం ఎక్కువై, ఫిట్స్ వచ్చిందని, ఈ విషయం వైద్యునికి తెలియజేయగా ఆయన పరిశీలించినట్లు తెలిపారు. తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని మరో పిల్లల ఆసుపత్రికి తరలించాలని వైద్యుడు చెప్పగా, అంబులెన్స్‌లో తరలించినట్లు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. 23న రాత్రి సరైన వైద్యం అందించకపోవడం వల్లనే తమ కుమారుడు మరణించాడని, తమకు న్యాయం చేయాలని బోరున విలపించారు. ఈ విషయమై డాక్టర్ మనోహర్ ను వివరణ అడగగా అయాన్ష్‌కు డెంగ్యూ జ్వరం ఉందని, అందుకు అనుకూలంగా వైద్య సేవలు అందించమని తెలిపారు. డెంగ్యూకు మరో రెండు వైరస్‌లు తోడవడంతో మెదడుపై ప్రభావం చూపిందని, పిల్లవాని సింటమ్స్ చూసి వెంటిలేటర్ ఉన్న మరో ఆసుపత్రికి తరలించాలని బాలుని కుటుంబ సభ్యులకు తెలిపి, తానే అంబులెన్స్‌లో ఉండి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని అన్నారు. ఎక్కడ కూడా వైద్య సేవలో లోపం లేవన్నారు. ఆసుపత్రి వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా వన్ టౌన్ సీఐ లక్ష్మీ బాబు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రోడ్లు లేక బడి మానేస్తున్నారు



- వైద్యం కూడా అందట్లేదు..
- గతుకులు రోడ్లతో గ్రామీణ ప్రాంత ప్రజల జీవన వ్యవస్థ అస్తవ్యస్తం
- రోడ్లు వేసి.. తమ పిల్లలకు విద్యా, వైద్యం అందేలా చూడాలని స్థానికుల వేడుకోలు





నవతెలంగాణ - మునిపల్లి :-

దేశానికి పల్లె సీమలే పట్టుకొమ్మలు. ఒక దేశం అభివృద్ధి కావాలంటే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సోపానంగా నిలుస్తుం దంటారు. అయితే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం తప్పనిసరి. కానీ పాలకుల నిర్లక్ష్యంతో రహదారులు సైతం చెరువులను, కుంటలను తలపిస్తూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాంతో గ్రామీణ ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. సరైన రవాణా వ్యవస్థ లేకపోవ డంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. ఎంతోమందికి వైద్యం కూడా అందలేదు.

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని అనేక గ్రామాల్లో రహదారి వ్యవస్థ చిన్నాభిన్నమై రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. గుంతలు పడిన రోడ్లు, తెగిపోయిన కల్వర్టులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత విద్య చదవాలంటే సమీప పట్టణానికి, సమీప ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే రవాణా సౌకర్యాలు ఉండడం లేదు. దాంతో చాలామంది బాలికలను మధ్యలోనే మాన్పిస్తున్నారు. దారుణమైన రోడ్ల కారణంగా సకాలంలో వైద్యం లభించక ప్రాణాలు పోతున్నాయి. అంతేకాకుండా రోడ్లపై వాహనాలు అదుపుతప్పి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని మక్తక్యాసారం నుంచి తాటిపల్లి వైపు ఒక శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు అక్కడికక్కడే మరణించాడు. ఇలాంటి ఘటనలు మండలంలో అనేకం ఉన్నాయి. తాటిపల్లి నుంచి మక్త క్యాసారం వరకు గల రోడ్డు మరమ్మత్తుకు నోచుకోక కొన్ని ఏండ్లు అవుతోంది. తాత్కాలికంగా మట్టి పోసి ప్రయాణాన్ని కొనసాగి స్తున్నారు. ఈ రోడ్డు గుండా ఎనిమిది గ్రామాల ప్రజలు ప్రయాణం సాగిస్తారు. దాంతో ఎనిమిది గ్రామాల ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అదేవిధంగా పిల్లోడి గ్రామం వద్ద మండల కేంద్రమైన మునిపల్లికి వెళ్లేందుకు వీలుగా చేపడుతున్న బ్రిడ్జి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడితే మండలంలోని 12 గ్రామాల ప్రజలు కంకోలు, బుదేరా మీదుగా వెళ్లకుండా ఈ బ్రిడ్జ్ మీదుగా ప్రయాణిస్తే అటు సమయం, ఇటు డబ్బు వృథా కాకుండా ఉంటుంది.



అలాగే మునిపల్లి మండలంలోని బుదేరా నుంచి అల్లాపూర్ వరకు గల పిడబ్ల్యూ రోడ్డు నుంచి సింగూర్ ప్రాజెక్టు వరకు గల రోడ్డు కూడా అధ్వాన్న స్థితికి చేరింది. బూసారెడ్డిపల్లి, మల్లారెడ్డిపేట మీదుగా సింగూరు వరకు రోడ్డు గతుకులమయం కావడంతో జోగి పేట నియోజకవర్గ కేంద్రానికి మెదక్ వైపు వెళ్లే ప్రయాణికులకు చాలా ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని మేళాసంఘం వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం గత ప్రభుత్వంలో పదుల సంఖ్యలో సర్వే చేసి అనేకసార్లు అంచనాలు రూపొందించినప్పటికీ ఇప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. ఇదిలా ఉండగా కంకోలు నుండి కప్పాడు వరకు గల రోడ్డు అనేక చోట్ల గుంతలు పడింది. నిత్యం నారాయణఖేడ్, మెదక్, బీదర్ వంటి పట్టణాలకు వందలాది వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తాయి. అనేక చోట్ల గుంతలు పడి గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. ఇటీవల రోడ్డు మరమ్మత్తు ప్రారంభించినప్పటికీ పనులు ప్రస్తుతం అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఇలాంటి ఎన్నో రోడ్లు మండ లంలో అధ్వాన స్థితికి చే రాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో సింహభాగంలో నిలిచి ఉండే రోడ్లు అధ్వాన్న స్థితికి చేరడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మునిపల్లి మండలంలో పలు రోడ్లను మరమ్మతు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

భయంతో బస్సులు నడపాల్సి వస్తోంది



రోడ్లపై ఉన్న గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో.. ఎక్కడ పిల్లలు సీట్లలో నుండి కింద పడతారో అని భయంతో స్కూల్ బస్ నడుపుతున్నాను. దయచేసి అధికారులు త్వరగా సింగూర్ రోడ్డు బాగు చేస్తే బావుంటుంది.

-బసప్ప, భాష్యం స్కూల్ బస్ డ్రైవర్

పంటను తీసుకురావడానికి ఇబ్బంది అవుతుంది



రోడ్లు సరిగ్గా లేకపోవడంతో.. పండిన పంటను బయట ప్రాంతాలకు తీసుకెళ్లాలంటే ఇబ్బంది అవుతున్నది. పంట తీసుకెళ్లడానికి వాహనదారులు కూడా రావడం లేదు. ఎక్కువ ఒత్తిడి చేస్తే అధిక రేట్లు చెల్లిస్తేనే వస్తాం అని అంటున్నారు.

-రైతు మల్లయ్య

ఆటోలు పాడైపోతున్నాయి



రోడ్లు బాగా లేక మా ఆటోలు పాడైపోతున్నాయి. మేము రోజంతా కష్టపడి సంపాదించింది. డబ్బులు అంతా ఆటోలు బాగు చేయించడం కోసమే చెల్లించాల్సి వస్తుంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్ల మరమ్మత్తు చేయాలి

-చాకలి సంగమేష్, ఆటో డ్రైవర్

'భూ మాత' ముసాయిదాకు సీపీఐ(ఎం) సూచనలు

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ధరణిని భూమాత గా మారుస్తూ 20 సెక్షన్‌లతో చట్టాన్ని రూపొందించి ముసాయిదాను విడుదల చేసి.. పార్టీలు, ప్రజలు నుంచి అభిప్రాయం కోరింది. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివా రం జరిగిన ముసాయిదా బిల్లు పైన చర్చలో సీపీఐ(ఎం) నుంచి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ పాల్గొని.. ముసాయిదాకు పలు సవరణలు సూచనలు చేశా రు. అందులో ముఖ్యంగా..

1. పాసుపుస్తకాల చట్టం 1971లోని సెక్షన్ 26ను ధరణి చట్టంలో రద్దు చేశారు. దాంతో సాగు దారులు, అనుభవం దారులు కాలం లేకపోవడంతో దశాబ్దాల తరబడి సాగులో ఉన్న వారు హక్కులు కోల్పోయారు. కాబట్టి ఆ సెక్షన్ 26 పునరుద్ధరణ చేయాలన్నారు.

2.ముసాయిదా చట్టంలోని సెక్షన్ రెండులో 19 రకాల భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వటానికి అంగీకరించిందని, అందులో పోడు భూములు చేర్చాలి ఆర్ ఓ ఆర్ జాబితా గ్రామాల వారీగా తయారు చేయాలన్నారు.

3.క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బందిని నియమిం చాలన్నారు.

4. హైకోర్టు తీర్పు ప్రకారం సాదా బైనామాలు 12 10 2020కు ముందు వచ్చిన 2,76,693 దరఖా స్తులను ఆమోదించాలని.. ఇప్పటికే ఫారం 10లో దరఖాస్తు చేసుకు న్నారన్నారు. అర్హులందరికీ సాదా బైనామాలకు ఉచిత రిజిస్ట్రీ చేసి పట్టాపాస్ పుస్తకం ఇవ్వాలన్నారు. వన్ టైం సెటిల్మెంట్‌గా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

5. 2011 భూ అధికృత రైతుల చట్టాన్ని పునరుద్ధరణ చేయాలన్నారు. ఈ చట్టం వల్ల కౌలు రైతులకు రుణ గుర్తిం పు కార్డులు,పంట రుణాలు,పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు.

6. తహశీల్దార్, ఆర్డీవోకు వ్యతిరేకంగా ఎవరైనా అప్పీల్ చేయదలచుకున్నచో మొదట కలెక్టర్ తదుపరి సిసిఎల్ఏకి మాత్రమే చేయాలి అనే ముసాయిదా ప్రతిపాదన సరికా దని.. జిల్లా కలెక్టర్ అనేక విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సకాలంలో అప్పీల్ స్వీకరించి, పరిష్కరించడానికి ఆలస్యం అవుతుందని.. అందుకు ప్రతి జిల్లా కేంద్రంలో నోడల్ ఆఫీసర్‌ను పెట్టి రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.

7. అప్పీల్ చేసిన నెల రోజుల్లో సమస్య పరిష్కా రించబడాలన్న నిబంధన ఉండాలన్నారు.

8. జిల్లాలో అనేక గ్రామాల్లో 70-80 ఏండ్ల క్రితం నుంచి సాగులో ఉన్న రైతులకు పాస్ పుస్తకాలు లేక ఇబ్బం దులు పడుతున్నా రన్నారు. ప్రస్తుత పోజిషన్ ఆధారంగా పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలన్నారు.



9.ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం చేయాలన్నారు.

10.స్లాట్ బుకింగ్ ద్వారా ప్రభుత్వం ఖజానాకు డబ్బు లు చెల్లించి పాస్ పుస్తకాలు పొందలేక పోయిన వారికి డబ్బులు తిరిగి చెల్లించాలన్నారు.

11. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను బ్లాక్ లిస్టు నుండి తొలగించి వారికి పట్టా పాస్ పుస్తకం ఇవ్వాలన్నారు. 12. పట్టా భూములు ధరణిలో అసైన్మెంట్ భూములుగా పడిన వాటిని సరి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా నాయకులు బి. నాగేశ్వరరావు,కార్యకర్తలు సాయిలుతదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి
- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. యాదగిరి
- సీఐటీయూలో చేరిన మెడికల్ కళాశాల కాంటాక్ట్ కార్మికులు



నవతెలంగాణ-సంగారెడ్డి

మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని.. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శనివారం సీఐటీయూలో చేరిన సందర్భంగా కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చాక హామీలన్ని మరిచారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తామని చెప్పినా.. ఇప్పటివరకు ఏ ఒక్క కార్మికుడిని పర్మినెంట్ చేయలేదన్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతి కాంగ్రెస్కు పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల కార్మికుల ందరినీ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సదానందం, మహేందర్ లక్ష్మణ్, నాగార్జున, సునీత, భాగ్యలక్ష్మి, లక్ష్మి, ప్రియ, భాను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు
- 28న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకేపీ వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పిలుపునిచ్చారు. తెలంగాణ ఐకెపి వీవోఏల జిల్లా విస్తృత సమావేశాన్ని సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సాయిలు హాజరై మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏలకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాటిటీ, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న వీవోఏల సమస్యలు తక్షణం పరిష్కరించాలన్నారు. లేనియెడల దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో.. వీవోఏలకు మహిళా సంఘాల నుంచి 3000 ఇచ్చే కార్యక్రమం చాలా మహిళా సంఘాల్లో డబ్బులు లేనందున ఇవ్వడం లేదని, చాలీచాలని వేతనాలతో బతుకులు ఈడుస్తున్నారన్నారు. పెరిగిన ధరలు ఒకవైపు, పిల్లల ఫీజులు, పుస్తకాలు ధరలు విపరీతంగా పెరగడంతో ఐదువేలతో కుటుంబ పోషణ సాధ్యం కావడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని గత సమ్మె సందర్భంగా హామీ ఇచ్చారని.. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర అంశాల గురించి ఆలోచించడం లేదన్నారు. వెంటనే వీవోఏల సమస్య లన్నింటినీ పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నగేష్, ముస్తఫా నాయకులు లక్ష్మారెడ్డి, మల్లయ్య, మాధవి, కిష్టయ్య, ఆంజనేయులు, అనిత, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, విజయ,రాణి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-కల్హేర్

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేసి సబ్ ప్లాన్ నిధులను దళిత గిరిజనులకు ఖర్చు చేయాలని.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12లక్షల స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాది కొర్మోని సుభాష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కల్హేర్‌లో శనివారం జరిగిన కేవీపీఎస్ మండల కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని.. సబ్ ప్లాన్‌కు కేటాయించిన నిధులను దళిత గిరిజనుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాల ప్రక్రియను ప్రభు త్వం వెంటనే ప్రారంభించాలని, అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ.12 లక్షల పూర్తి సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితులంతా ఐక్యమై హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, మండలాధ్యక్షుడు బాబురావు, మండల కేపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాదిరి గ్రామపంచాయతీ ఎన్నికలు



నవతెలంగాణ-జహీరాబాద్

నో బ్యాగ్ డే సందర్భంగా మండలంలోని పీచెర్యాగడి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మాదిరి గ్రామ పంచాయతీ ఎన్నికలను శనివారం నిర్వహించారు. ఓటు యొక్క విలువ, ఓటింగ్ నిర్వహణ పద్ధతులు, ప్రజల చేత ఎన్నుకోబడిన వారికి ఉన్న అధికారాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉత్సాహంగా విద్యార్థులు ఎన్నికల నిర్వహణలో పాల్గొనగా.. ఉపాధ్యాయ బృందం ప్రోత్సహించారు ప్రొసీడింగ్ ఆఫీసర్‌గా తాహేర్ పాషా ,ఎన్నికల అధికారులుగా అక్షయ, శ్రీహరి, పవన్ విధులు నిర్వహించారు. కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీ ఎలక్షన్‌లు ఏ విధంగా జరుగుతాయో విద్యా ర్థులు బాగా అర్థం చేసుకుంటారన్నారు. కాగా సర్పం చులుగా రోహిత్, ఝాన్సీ మేరీ పోటీ పడ్డారు. వార్డ్ మెంబ ర్లుగా పదో తరగతి నుంచి ఇస్మాయిల్, అభిషేక్, తొమ్మిదోవ తరగతి నుండి సీమ, భవాని, ఎనిమిదో తరగతి నుండి ఎండి జుబేర్, నందకిషోర్, ఏడో తరగతి నుండి సంధ్య, రిషిత్ ఆరో తరగతి నుండి ప్రసాద్, అక్షిత పోటీలో నిలిచారు. పాఠశాలలోని విద్యార్థులు పూర్తిస్థాయిలో గ్రామ పంచా యతీ ఎన్నికల మాదిరిగా ఓటర్ స్లిప్పులను తీసుకొని సర్పం చ్ వార్డు మెంబర్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల అనం తరం కౌంటింగ్ నిర్వహించిన ఎన్నికల అధికారులు.. సర్పం చ్‌గా రోహిత్, వార్డ్ మెంబర్లుగా ఇస్మాయిల్, సీమ, నంద కిషోర్, రిషిత్, అక్షిత.. ఉప సర్పంచ్‌గా ఇస్మాయిల్‌లు గెలుపొందిన ట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వలి, లింగయ్య, దత్తాత్రేయ, పద్మయ,ఎల్సి, శరణప్ప పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ పట్టణా నికి చెందిన 29 మంది లబ్ధిదారులకు గాను రూ.7 లక్షల 90 వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ షెరీ,మాజీ పట్టణ అధ్యక్షులు మోయ ఎద్దిన్, యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, మహిళ అధ్యక్షురాలు మంజుల నాయకులు సత్యం ముది రాజ్, గణేష్, చంద్రయ్య, వహీద్ ,అలీ, లక్ష్మీకాంత్, అశోక్ రెడ్డి, లవన్, ఫయాజ్, సందీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ నాగరాజు జన్మదిన వేడుకల్లో మంత్రి

నవతెలంగాణ-జోగిపేట



అందోల్-జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు పుట్టినరోజు సందర్భంగా శనివారం జరిగిన వేడుకల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సి.మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని మినిస్టర్ నివాసంలో కేక్ కట్ చేయించి నాగరాజుకు తినిపించి.. శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహను శాలువాతో నాగరాజు సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్.సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికొండ శ్రీధర్, గొల్ల శరత్ బాబు, రాజశేఖర్, నందు, దుర్గా నాయక్, అరుణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో, కారు ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కోహిర్



ఆటోను వెనకాల నుంచి కారు ఢీకొట్టడంతో.. ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మండలంలోని వెంకటాపూర్ చౌరస్తా వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం.. బూచినెల్లి గ్రామానికి చెందిన గాలప్ప తన ఆటోలో హైదరాబాద్ వైపు వెళ్తుండగా.. ఓ కారు వెనకాల నుంచి వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న గాలప్ప తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108కి సమాచారం ఇవ్వడంతో.. హుటాహుటినా అక్కడికి వచ్చిన 108 సిబ్బంది డ్రైవర్ శ్రీనివాస్, ఈఎంటి సంగమేష్ బాధితుడిని జహీరాబాద్ ఆసుపత్రికి తరలించారు.

జహీరాబాద్ డిపో సేవలు అభినందనీయం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ డిపోలో ప్రయాణీకులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆర్టీసీ ఆర్ఎం దైవాదీనం అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ దైవాదీనం జహీరాబాద్ డిపోలో శనివారం తనిఖీ చేశారు. అందులో భాగంగా డిపోను రివ్యూ చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. ఉద్యోగులతో గేట్ మీటింగ్‌లో పాల్గొని.. శ్రావణ మాసంలో రాఖీ పండుగ నేపథ్యంలో పెరిగిన ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా సర్వీసులు నడిపి.. ప్రయా ణీకులకు అసౌకర్యం కలుగకుండా సేవలు అందించిన సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం ఉద్యోగులతో కలిసి డిపో ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్, డ్రైవర్, కండక్టర్‌ల గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి యువకులే రేపటి భావిభారత పౌరులు

నవతెలంగాణ-సంగారెడ్డి



నేటి యువకులే రేపటి భావి భారత పౌరులు అని తారా కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. ఎస్. ఎస్. ప్రసాద్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆదేశాలతో లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ అధ్యక్షుడు లయన్ జార్జ్ మ్యాత్యూ సారథ్యంలో ఎం పవర్ నిర్మాణ్ ఫర్ యూత్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కే. ఎస్. ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ.. నేటి పిల్లలే రేపటి భావి భారత భవిష్యత్ పురోభి వృద్ధులే అని అన్నారు. చక్కని క్రమశిక్షణతో జీవితాలను రూపు దిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జార్జ్ మాథ్యూ, జోన్ చైర్మెన్ యం. వెంకటేశం, వైస్ ప్రిన్సిపాల్ డా.జి.జగదీశ్వర్, డా.సదయ కుమార్, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 70 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సుమారు రూ.24 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీడీవో కార్యాల యంలో తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో డాక్టర్ హరి నందన్‌రావులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ ఎంపిటిసిలు పాండు , వెంకట రాములు, నాయకులు నరేందర్ గౌడ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

మదర్స స్కూల్ విద్యార్థి అదృశ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో గల మదర్స స్కూల్లో చదువుతున్న విద్యార్థి అదృశ్యమయ్యాడు. సంగారెడ్డి పట్టణ సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరా బాద్ శేర్లింగంపల్లి హఫీజ్‌పేట్‌కు చెందిన షేక్ రహమాన్ సంగారెడ్డిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ఉన్న మసీదులో గల మదర్స స్కూల్లో చదువుతున్నాడు. అయితే ఆ అబ్బాయి ఈనెల 19 ఉదయం 06:30 గంటలకి ఎవ్వరికి చెప్పకుండా మదర్సా నుంచి వెళ్లిపోయాడు. దాంతో మదర్సా టీచర్ సయ్యద్ అమర్.. ఆ బాలుడి తల్లికి ఫోన్ చేసి విషయం తెలిపారు. కాగా వారు చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో ఈనెల 23న సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ బాలుడి సమాచారం తెలిస్తే.. సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నంబర్ 08455-276333, లేదా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నంబర్ 8712656718కు సమాచారం ఇవ్వాలన్నారు.

శతశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి



పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి దశరథ్ సూచించారు. మండలంలోని మల్లికార్జునపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం మల్లికార్జునపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఆయా రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వరి సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-కొండాపూర్

ప్రస్తుత వర్షాకాలం సీజన్ దృష్ట్యా వరి సాగు చేస్తున్న రైతులు తప్పని సరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి గణేష్ సూచించారు. మండలంలోని మునిదేవునిపల్లిలో వరి పొలాలను శనివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో (మేఘా వృతమై) మార్పుల వల్ల వరి పంటలో యాజమాన్య చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడొద్దన్నారు. కాండం తొలుచు పురుగు ఆనవాళ్లు కనిపిస్తుంటే కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 4జీ గుళికలను ఎకరానికి 8-10 కిలోలు లేదా ఫ్రిప్రోనేల్ గుళికలు 5-6కిలోలు ఇసుకలో కలిపి పొలంలో చల్లుకోవాలన్నారు. లేదంటే కార్టా ఫహైడ్రోక్లోరైడ్ ఎకరానికి 400 గ్రాములు పిచికారీ చేసుకోవాలన్నారు. అలాగే కందిలో ముందు జాగ్రత్తగా ఎకరానికి 600ఎంఎల్ వేపనూనేను పిచికారి చేసుకోవాలని సూచించారు. తగు సలహాలకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

త్వరలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎన్నో నెలలుగా ఎదురుచూస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులకు మోక్షం లభించనుంది. మండలంలోని 119 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మంజూర య్యాయని త్వరలో ఆ చెక్కులు పంపిణీ చేస్తారని ఉపతహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- వీలైతే దేశానికి సేవ చేయండి.. కానీ దేశానికి భారం కావొద్దు
- డి-అడిక్షన్ క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహించిన ఫ్రీడం వాక్ లో ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని.. వీలైతే దేశానికి సేవ చేయండి.. కానీ దేశానికి భారం కావొద్దు అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా శనివారం నిర్వహించిన ఫ్రీడం వాక్‌లో ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై కలెక్టరేట్ నుంచి కోర్టు కార్యాలయం వరకు యువతతో కలిసి 3 కిలో మీటర్లు ఫ్రీడం వాక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టే ప్రక్రియలో భాగంగా జిల్లా పరిపాలన విభాగం, జిల్లా పోలీసు శాఖ, సహర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం వాక్‌లో సంగారెడ్డి పట్టణ ప్రజలు, ఔత్సాహికులు యువత అధిక సంఖ్యలో పాల్గొని.. విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యువత ఎక్కువగా చెడు మార్గంలో నడవడానికి ప్రధాన కారణం సినిమాలేనని, సినిమా చూపించే చెడుకు ప్రభావితం కాకుండా దానిలోని నీతిని గుర్తించాలన్నారు. ఒక వ్యక్తి జీవితంలో మొదటి 25 ఏండ్లు చాలా కీలకం అని కష్టపడి చదివి గోల్స్ ను నెరవేర్చుకున్నట్లైతే జీవితం చాలా అందంగా ఉంటుందన్నారు, గుట్కా సిగరెట్, వంటి వాటికి బానిసలైతే సర్వస్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మన తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. విద్యార్థులుగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని నెరవేర్చుకునే దిశగా కృషి చేయాలి అంతేగాని అనవసర చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు దేశానికి భార ంగా మిగలకూడదన్నారు. భారత దేశ పౌరులుగా పుట్ట డం మన అదృష్టమని, భారత పౌరులుగా దేశానికి ఏదోరకంగా ఉపయోగపడాలన్నారు. నూతన చట్టాల గురించి అవగాహన కలిగి మంచి మార్గంలో నడవాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సహర హాస్పిటల్స్ డైరెక్టర్ శంకర్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, యువజన సంఘా ల నాయకులు కూన వేణు, సంగారెడ్డి నార్కోటెక్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రమేష్, యస్.బి ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఇంటలిజెన్స్ డీఎస్పీ మురళి, సంగారెడ్డి టౌన్, రూరల్ ఇన్‌స్పెక్టర్స్, ఎస్సై, సహర హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొడుకు కోపగించుకున్నాడని.. దంపతుల అదృశ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



కొడుకు కోపగించకున్నాడని మనస్తాపం చెంది ఓ దంపతులు ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన సంగారెడ్డి పట్టణంలో జరిగింది. పట్టణ సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకా రం.. సంతోష్‌నగర్‌కు చెందిన నాగయ్య సురేఖ దంపతుల కొడుకు సాయికుమార్, కోడలు స్వర్ణలతలు ఈ నెల 21న గొడవ పడ్డారు. వారిని ఆపేందుకు నాగయ్య ప్రయత్నించగా.. ఆయన కుమారుడు సాయికుమార్ కోపగించుకున్నాడు. దాంతో మనస్థాపం చెందిన నాగయ్య, సురేఖ దంపతులు ఈనెల 22న ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్ప కుండా వెళ్లిపోయి తిరిగిరాలేదు. చుట్టు పక్కలు, బంధువుల వద్ద వెతికినా వారి ఆచూకీ లభించలేదు. దాంతో వారి కువ మారు డు పోలీసులను ఆశ్రయించాడు. వారి ఆచూకీ తెలిస్తే సంగారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్ 08455-276333, లేదా సీఐ 8712656718కు సమాచారం అందించాలని సీఐ తెలిపారు.



మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది

నవతెలంగాణ-పటాన్‌చెరు

సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా తన నియమకానికి సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రభుదాన్యం కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పటాన్‌చెరు ఎంఎల్ఏ గూడెం మహిపాల్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిలను సైతం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు ధాన్యం మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించిన కేసుల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, న్యాయవాది యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

నాణ్యమైన దర్యాప్తుతో కేసును త్వరితగతిన పూర్తి చేయాలి

- సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- బాధితులు కోల్పోయిన డబ్బు త్వరగా రీఫండ్ అయ్యే విధంగా చూడాలి
- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్‌లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని, సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులు కోల్పోయిన డబ్బు త్వరగా రీఫండ్ అయ్యే విధంగా చూడాలని, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు.మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా సంగారెడ్డి జిల్లాపరిషత్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్)లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని, ఆస్తి సంభందిత నేరాలకు సంభందించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. యస్.బి.డబ్ల్యు ఎక్జిక్యూషన్ కొరకు సర్కిల్ పరిధిలో టీమ్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులను పి.టి వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి సైబర్ బాధితులు కోల్పోయిన, హెూల్డ్ చేయబడిన డబ్బు బాధితులకు అందే విధంగా చూడాలన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై షీట్స్ ఓపెన్ చేయాలని సూచించారు. డ్రగ్ దుర్వినియోగం, ఆన్లైన్ మోసాల గురించి జిల్లా ప్రజలలో, విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి సాగు, అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలన్నారు. గంజాయి సాగు చేసే రైతులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అట్టి వ్యవసాయ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలన్నారు. ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930 లేదా యన్.సి.ఆర్.బి పోర్టల్‌లో నమోదు చేయాలని సుచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాగా గుర్తించి, సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలని అని అన్నారు. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డీఎస్పీ రామ్ మోహన్ రెడ్డి, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ వేణు గోపాల్ రెడ్డి, ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ నగేష్, ఐ.టి. సెల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఎస్.ఒ.టి. ఇన్‌స్పెక్టర్ మల్లేశం, నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్ మరియు జిల్లా ఇన్‌స్పెక్టర్స్, సబ్-ఇన్‌స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య కారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోండి

- కిష్టాయపల్లి మూగజీవాల మృతిపై పీసీబీ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే ఫిర్యాదు

నవతెలంగాణ-పటాన్‌చెరు



జిన్నారం మండలం కిష్టయ్యపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం కాలుష్య జలాలు తాగి గేదెల మృతికి కారణమైన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన రైతు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి గుగులోతును పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. పీసీబీ మెంబర్ సెక్రెటరీ రవితో శనివారం ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలు తెలిపారు. గత పదేండ్లుగా పటాన్ చెరు నియోజకవర్గంలో కాలుష్యం తగ్గుతుందనుకుంటున్న తరుణంలో కొన్ని పరిశ్రమలు హానికారక రసాయన జలాలను చెరువులు, కుంటల్లోకి విడుదల చేయడం మూలంగా మూగజీవాల మృత్యువాత పడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే కిష్టయ్యపల్లి గ్రామానికి చెందిన యువ రైతు బాశెట్టి సాయికుమార్‌కి చెందిన 12 గేదెలు రసాయన జలాలు తాగి మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత విద్యావంతుడైన సాయి కుమార్ పాడి పరిశ్రమపై ఉన్న మక్కువతో డైరీ ఫామ్ ఏర్పాటు చేస్తే.. ఫార్మా పరిశ్రమల నిర్లక్ష్యం మూలంగా కోలుకోలేని ఆర్థిక నష్టం జరిగిందని వాపోయారు. ఈ అంశంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి.. వచ్చే వారంలో క్షేత్రస్థాయి పర్యటన చేద్దామని ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నష్టపోయిన రైతు సాయికుమార్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు భవిష్యత్తులో సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచితంగా కంటి ఆపరేషన్

నవతెలంగాణ-జహీరాబాద్



కొన్ని రోజుల క్రితం ఉజ్వల్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ప్రాంతంలో ఉచిత మెగా వైద్యం శిబిరం నిర్వహించారు. అందులో ఉచితంగా పరీక్షలు చేసి.. మందులు అందజేశారు. అవసరం ఉన్న వారికి ఆపరేషన్ కూడా చేస్తామని వైద్యులు తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్‌లోని గ్లోబల్ ఐ హాస్పిటల్‌లో జహీ రాబాద్ ప్రాంతం శాంతినగర్‌కు చెందిన తుంకుంట ప్రతాప్ అనే వ్యక్తి కంటికి విట్రెక్టోమి రెటినా నిర్లిప్తత అనే శస్త్రచి కిత్సను డాక్టర్ తిరుమల్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత ంగా చేశారు. ఇప్పటి వరకు ఉజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యం లో దాదాపుగా 10 మందికి పైగా ఉచిత కంటి ఆపరేష న్లు చేశామని.. 'మే ఉన్నాం.. మేం విన్నాం' అనే సంకల్ప దృక్పథంతో ముందుకు సాగుతున్నామని డా.ఉజ్వల్ రెడ్డి తెలిపారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మామిడ్గి గ్రామ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి ప్రజలకు సూచించారు. వర్షాకాలం దృష్ట్యా నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాగా పలు గ్రామాల్లో ఇంటింటి వైద్య సిబ్బం దితో కలిసి ఇంటింటి జన సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నుపెన్ చక్రవర్తి, వైద్య సిబ్బంది చండీ దేవి, మార్త, హర్షవర్ధన్ రెడ్డి, మల్లికార్జున్, రవి, ఆశా వర్కర్లు ఉన్నారు.

గేదెలు మృత్యువాత పడిన రైతులకు నష్టపరిహారం

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల గ్రామం, జిన్నారం మండలం కాజిపల్లికి చెందిన నలుగురు రైతులకు సంబం ధించిన 8 బర్రెలు ఇటీవల విద్యుత్ఘాతానికి గురై మృత్యువాత పడడంతో.. విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.3 లక్షల 20 వేల నష్టపరిహారం చెక్కులను శనివారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత రైతులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దురదృష్టవశాత్తు విద్యుత్ ప్రమాదంలో గేదెలు మృత్యువాత పడడంతో.. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి నష్టపరిహారం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పటాన్‌చెరు మండల అభివృద్ధి అధికారి యాదగిరి సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో 'తెలంగాణ సాంస్కృతిక సారథి' సంగారెడ్డి జిల్లా కళాబృందం పటాన్‌చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో శనివారం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ కళా ప్రదర్శన ద్వారా గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులను అభినందించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిలువకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పాత డబ్బాలు, టైర్లు, బోండాలు లాంటి నీలు నిలువ ఉండే వస్తువులను ఇంటి చుట్టూ ఉన్న పరిసరాల్లో పారేయకూడదని సూచించారు. ఎక్కువ రోజులు నిలువ చేసిన నీటిని తాగకూడదని అవగాహన కల్పించారు. కళాకారుల ఆటపాటలు గ్రామస్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎస్.దుర్గేష్, పి.సంధ్య, ఇ.వినేష్, బి.నవీన్, జి.శంకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-న్యాల్‌కల్

రెండు లక్షల లోపు రుణాలు మాఫీ జరగని రైతులు అధైర్య పడొద్దని.. తిరిగి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి అవినాష్ వర్మ ప్రకటనలో తెలిపారు. న్యాల్‌కల్ రైతు వేదిక గ్రీవెన్స్ సెల్‌లో రైతులు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆధార్‌కార్డు, బ్యాంక్ స్టేట్మెంట్, పట్టాపాసు పుస్త కం, రేషన్‌కార్డ్, దరఖాస్తు జతచేసి వ్యవసాయ అధికారులకు ఇవ్వాలని కోరారు. మండ లంలో ఇప్పటివరకు రూ.6388.05 కోట్లమాఫీ చేసినట్టు తెలిపారు.

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడులకను వివిధ పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాధ, కృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్యాలు చేయడం అందరిని అలరించింది.

జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య స్కూల్ పాఠశాల ఆవరణలో కృష్ణాష్టమి వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాగా విద్యార్థులు చేసిన నృత్యాలను చూసి అందరూ అభినందించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, హరికుమార్ సురేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట పట్టణంలోని సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి పండగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణతో వేడుకల్లో సందడి చేశారు. చక్కటి ప్రతిభ కనబరిచిన చిన్నారులను కరస్పాండెంట్ ఎన్. నాగరాజు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్. నాగరాజు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే కేంబ్రిడ్జ్, ఆక్స్‌ఫర్డ్, నియో వివేకానందా పాఠశాలల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా పాఠ శాలల ప్రధానోప్యాధాయులు విష్ణువర్ధన్ రెడ్డి, గోపా ల్‌రెడ్డి, నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : నారాయణ ఉన్నత పాఠశాల సంగారెడ్డి బ్రాంచ్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. భక్తి గీతాలపై కోలాటం నృత్య ప్రదర్శనలతో ఆనందంగా గడిపారు. వెన్నతో నిండిన కుండలు ఉట్టి కొట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి లీలలు, భగవద్గీత గురించి తెలిపారు.కార్యక్రమంలో జిఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం, వల్లి కుమార్, అకాడమిక్ డీన్ అశోక్ రాజ్, కోఆర్డి నేటర్ కనకరాజు, వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, తేజస్వి, ఉపా ధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు రాధాకృష్ణ వేషధారణలో చేసిన నృత్యాలు చూపరులను హృద్యంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంప్రదాయం సంస్కృతి ఉట్టిపడేలా ఈ వేడుకలను ఆనందదాయకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయ, విద్యార్థి బృందం పాల్గొన్నారు.







ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే

-ఎంపీడీవో మధులత



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని ఎంపీడీవో మధులత అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన వారికి శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి నూతనంగా మండలానికి వచ్చిన వారికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఎంపీడీవో మధులత ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగరీత్యా చేసిన సేవలు ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీవో అంజిరెడ్డి వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి ఫర్నిచర్ అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా కూతురు ఆరాధ్య జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన శివంపేటలో అంగన్వాడీ కేంద్రానికి పబ్బ మహేష్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో ఫర్నిచర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, సింహం సంతోష్, రామా గౌడ్, అశోక్, శ్రీనివాస్, యాదవ్, నాయకులు, దర్శన్ సుదర్శన్ గౌడ్, రాజు, ఖదీర్, బాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

పట్టణాలకే పరిమితమైన క్రీడా మైదానాలు

- క్రీడా మైదానం లేని మండలంగా నిజాంపేట
- పట్టించుకోని అధికారులు
- పట్టించుకోవాలని మండల ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. క్రీడా మైదానాలు లేక మండల కేంద్రాలు వెనుకబడి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు పదేళ్ల అవుతున్నప్పటికీ, మండలం ఏర్పడి దాదాపు ఎనిమిదేళ్ల అవుతున్నప్పటికీ క్రీడా మైదానం లేకపోవడం శోచనీయం. గత ప్రభుత్వాలకు నిజాంపేట మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని పలువురు వాపోయారు. మండల కేంద్రాలలో నేటికీ క్రీడా మైదానాలు లేక విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వాలు క్రీడా మైదానాలను కేవలం జిల్లా కేంద్రాలకే పరిమితం చేశాయని మండల కేంద్రాలలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులు వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చని మండల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రాలలో విద్యార్థులు ఆడుకునే ఆట స్థలాలు లేక సగం మంది విద్యార్థులు ఆటలకే దూరమవుతున్నారు. మండల స్థాయి క్రీడా పోటీలను కూడా తూతూ మంత్రంగా నిర్వహిస్తూ ప్రభుత్వం కూడా క్రీడలకు నిధులను కూడా కేటాయిస్తలేరని పలువురు వాపోతున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో క్రీడా మైదానం లేక విద్యార్థులు ఆటలు ఆడుకోలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొన్నారు. మండల కేంద్రంలో క్రీడా మైదానం లేక మండల స్థాయి క్రీడలను నందిగామ గుడ్ షెఫర్డ్ ప్రయివేట్ పాఠశాలల్లో పోటీలను నిర్వహించే దుస్థితి ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిజాంపేట మండల కేంద్రంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వెంటనే నిజాంపేట మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి..

మండల కేంద్రంలో క్రీడా మైదానం లేక విద్యార్థులు క్రీడల్లో చాలా వెనుకబడి ఉన్నారు. ఒకప్పుడు మండల కేంద్రంలో ప్రతి ఏటా వాలీబాల్ కబడ్డీ కోకో స్పోర్ట్స్ టోర్నమెంట్లు నిర్వహించేవారు. అంతర్ జిల్లాల నుంచి గవర్నమెంట్‌లను నిర్వహించి ప్రోత్సహించేవారు. క్రీడా మైదానాలు లేక విద్యార్థులు సెల్ ఫోన్లకే అంకితమవుతున్నారు. ఆటలు కూడా సెల్ ఫోన్‌లోనే ఆడుతున్నారు. క్రీడా మైదానాలు ఏర్పాటుచేసి విద్యార్థులను ప్రతి క్రీడారంగంలో ప్రోత్సహించినట్లయితే రాష్ట్రస్థాయిలో రాణిస్తారని కాబట్టి మెదక్ ఎమ్మెల్యే వెంటనే క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుచున్నాను.



-తమ్మలి రమేష్, మాజీ ఎంపీటీసీ

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఉపాధ్యాయుల వినతి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ముఖ్యంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వీటితోపాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా కస్తూర్బా విద్యాలయ పాఠశాలలో రహదారి సమస్య వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేకు పేర్కొన్నారు. మండలంలో ఉన్న పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీహెచ్ఎస్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు నాగరాణి జిల్లా పీఆర్టీయూ గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి, ఉపాధ్యాయులు సత్య కుమార్ గోపి, రజిత, తదితరులు ఉన్నారు.

ఓటర్ లిస్టుల పరిశీలన



నవతెలంగాణ-నిజాంపేట

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన బిఎల్ఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఓటర్ లిస్టులో పేర్లను పరిశీలిస్తున్నారు. ఓటర్ లిస్టులో పేర్లు తప్పుగా నమోదైన యెడల, మరణించిన వారి పేర్లు ఉన్నట్లయితే తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనే ఆలోచనతోని ప్రభుత్వము ఓటర్ లిస్టులను తయారు చేయిస్తుంది. ఈ కార్యక్రమంలో చల్మెడ పంచాయతీ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి, నగరం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, నిజాంపేట కార్యదర్శి నరసింహులు, అంగన్వాడీ టీచర్లు అరుణ, రేణుక, మణెమ్మ, సుగుణమ్మ, దుర్గేశ్వరి, కారోబార్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండల్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి ఆరవ వర్ధంతి శనివారం ఆయన స్వగ్రామమైన కౌడిపల్లిలో జరగగా ఈ వర్ధంతికి సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి హాజరయ్యారు. అయితే వర్ధంతికి వచ్చిన కొండల్ రెడ్డిని శివంపేట మండలం కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తా, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటరామిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వెంట కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, బండారి గంగాధర్, సురేందర్, తదితరులు ఉన్నారు.

సబ్ జైల్ ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ సబ్ జైల్‌ను సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ తనిఖీ చేశారు. జైలులో ఉన్న ఖైదిల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. వంటశాల తనిఖీ చేసి ఆహారం గురించి జైలు పర్యవేక్షణ అధికారితో చర్చించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో ముద్దాయిలకు వివిధ అంశాల పైన అనగా లీగల్ ఎయిడ్ అపాయింట్మెంట్, జైల్ అదాలత్, ప్లీ భార్గెనింగ్ చట్టాల పైన అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్, జైలు సిబ్బంది, జైలు ఖైదీలు పాల్గొన్నారు.

మెదక్ చారిత్రక చర్చిని సందర్శించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ చరిత్ర ప్రథమ సంవత్సరం విద్యార్థులు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ ఆధ్వర్యంలో చారిత్రక స్థలాల సందర్శనలో భాగంగా చారిత్రక మెదక్ చర్చిని గోల్ బంగ్లాను క్షేత్ర పరిశీలనలో భాగంగా అధ్యాపకులు విద్యార్థులు సంయుక్తంగా సందర్శించినారు. వంద ఏళ్ల చర్చి చెక్కుచెదరని అద్భుత నిర్మాణ ప్రక్రియ అడ్డం 100 అడుగులు, పొడవు 200 అడుగులు, ఎత్తు 175 అడుగులు అంటూ క్రీస్తు జననం, సిలువ, పరలోకం చేరుట మొదలగు సంఘటనలను విదేశాల నుంచి తెప్పించిన రంగురాళ్లతో చిత్రించిన విధానం గురించి చర్చి పాస్టర్ డేవిడ్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మెదక్ షీ టీం బృందం, ఏఎస్ఐ రుక్సానా బేగం, ప్రమీల విజయ్ కుమార్‌లు మహిళల స్వయం పరిరక్షణకై " టి సేఫ్ "యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు గణపతి, వెంకటేశ్వర్లు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం

- సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రనికి చెందిన గడ్డ మీది లక్ష్మీ, ఎర్ర పెద్ద లచ్చవ్వ, ఎర్ర దుర్గయ్య, ఇటీవల మరణించారు. విషయం తెలుసుకుని ఆ కుటుంబాలను ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి శనివారం పరామర్శించారు. అనంతరం వారి ఒక్కొక్క కుటుంబానికి క్వింటల్ బియ్యం చొప్పున వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి, చిట్టబోయిన వెంకటేశం, సిద్ధిరములు, వంజరి రవి,సోమ సత్యనారాయణ, కట్ట శ్రీనివాస్, అయిత రఘు రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగలను రిమాండ్ చేసిన తూప్రాన్ పోలీసులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్‌లో ఇద్దరు దొంగలను పట్టుకొని రిమాండ్ చేసినట్లు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి శనివారం రోజున మీడియాతో తెలిపారు. తూప్రాన్ పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా టియస్ 35 ఏచ్ 0622 నెంబర్ పై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా వారిద్దరూ కూడా అనుమాన స్పదంగా కనిపించగా, వారిద్దరిని పట్టుకొని విచారించగా, వారిద్దరూ తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామంలో చేసిన దొంగతనం, మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలో చేసిన దొంగతనం, మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3 దొంగతనాలు చేశామని ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు ఒక ఇనుప రాడ్, ఒక యాక్టివా స్కూటీ, 20 వేల రూపాయలు, సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు, 43 తులాల వెండి వస్తువులు తూప్రాన్ పోలీస్ దొంగల నుంచి స్వాదినపర్చుకున్నారు. గోకన్ విష్ణు వర్దన్ రెడ్డి, మరాటి ప్రశాంత్ హవేలిఘన్పూర్ మండలం మెదక్ జిల్లాకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. ఈ సమావేశంలో తూప్రాన్ సిఐ రంగకృష్ణ, ఎస్ఐ శివానంద్, కానిస్టేబుల్లు గోవర్ధన్, కృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేసిన సేవలు గుర్తింపునిస్థాయి



నవతెలంగాణ-నంగునూరు

ఉపాధ్యాయ విధుల్లో చేసిన సేవలు గుర్తింపునిస్థాయని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్ పేర్కొన్నా రు. నంగునూరు మండలం సిద్దన్నపేట ప్రాథమిక పాఠశాలలో బదిలీ పై వెళ్ళిపోతున్న ప్రధానోపాధ్యాయులు రాగుల వీరారెడ్డి, ఉపాధ్యాయులు గోవర్ధన్‌లను ఘనంగా సన్మానించారు. రాగుల వీరారెడ్డి 50 మంది విద్యార్థులకు ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కత్తుల చక్రారెడ్డి, డాకురి భాస్కర్ రెడ్డి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు









నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆ పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపల్ డి. కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల వేషధారణలు, రాధా, గోపాలకృష్ణ వేషధారణలతో పిల్లలు అందర్నీ అబ్బుర పరిచారు. ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించి పాఠశాలలో అద్భుతమైన ప్రోగ్రాములతో అబ్బుర పరిచారు. మా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను చేసుకున్నందుకు సంతోషంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సురేష్, అరిఫ్ పేరెంట్స్ , పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ ప్రాథమిక పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల చేత గోపికల గోపాలుని వేషధారణతో పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల చేత వేషధారణ వేయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా యొక్క పాఠశాలలో ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు మోహన్, మమత, నవీన్, రత్నాకర్, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన్ మోడల్ స్కూల్‌లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపిక, గొల్ల భామ ల వేషధారణ వేసి వివిధ పాటల పై నృత్యాలు చేస్తూ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను వివరించారు. హిందూ పంచాంగం ప్రకారం ప్రతి ఏడాది శ్రావణ మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే అష్టమి శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని చేసుకుంటారని, ఈ తిథిన ప్రపంచ వ్యాప్తంగా గోకుల అష్టమి ఎంతో ఘనంగా నిర్వహిస్తారని వారు తెలిపారు. పాఠశా ల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని రంగంపేట నవజీవన్ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చిన్నారులను గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో ఉట్టుకొట్టే పండుగ నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన యోగాసన పోటీలు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం సీఎంఆర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 183 మంది క్రీడాకారులు క్రీడాకారినిలు పాల్గొనగా అందులో అత్యుత్తమ ప్రతిభ చూపిన 82 మందిని ఎంపిక చేసినట్టు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్, భుజగేందర్ రెడ్డి తెలిపారు. సబ్ జూనియర్ బాలికల ట్రెడిషనల్ యోగ విభాగంలో శైలజ మోడల్ స్కూల్ టేక్మాల్, నవిత రెసిడెన్షియల్ స్కూల్ మెదక్, రిత్విక రాచపల్లి ఎంపికయ్యారు. ఆర్టిస్టిక్ యోగ పెయిర్ విభాగంలో నికిత, వర్ష, సింగల్ విభాగంలో నికిత ఎంపికయ్యారు. రితమిక్ పెయిర్ విభాగంలో రాణికుమారి, స్వాతి చేగుంట ఎంపికయ్యారు. సబ్ జూనియర్ బాలుర ట్రెడిషనల్ విభాగంలో మణికంఠ టేక్మాల్, శ్రీరామ్ నాయక్ తూప్రాన్, రంజిత్ కుమార్ టేక్మాల్ ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో నవదీప్, జస్వంత్, రిథమిక్ అలాగే పెయిర్ విభాగంలో పవన్ సాయి, రేవంత్ ఎంపికయ్యారు. జూనియర్ బాలికల ట్రెడిషనల్ విభాగంలో స్వర్ణలత సోషియల్ వెల్ఫేర్ మెదక్, మన్షో, నికిత గర్ల్స్ రెసిడెన్షల్ స్కూల్ మెదక్ ఎంపికవ్వగా, ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో పూజ, శిరీష ఎంపికయ్యారు. జూనియర్ బాలుర ట్రెడిషనల్ యోగ విభాగంలో మనితేజ, మహేష్, రాజమల్లు ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో యుగేందర్,సాయి క్రిష్ణ చేగుంట ఎంపికయ్యారు. సీనియర్ బాలికల ట్రెడిషనల్ విభాగం లో మమత , వనజ, నికిత ట్రైబల్ డిగ్రీ కాలేజ్ మెదక్ ఎంపికవ్వగా,ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో అరుణ,శిరీష ఎంపికవ్వగా సింగల్ విభాగం లో కవిత ట్రైబల్ డిగ్రీ కాలేజ్ మెదక్ ఎంపికయ్యారు. బాలుర ట్రెడిషనల్ విభాగం లో కార్తిక్, కృష్ణ, ఆశీర్వాద్ లో ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి, జిల్లా యోగసన స్పోర్ట్స్ కోశాధికారి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సింలు ప్రపంచ నంబర్ వన్ రెఫరీ శ్రీదేవి, పీఈటీ లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ చిలుముల కిషన్ రెడ్డి ఆరో వర్ధంతి వేడుకలు








నవతెలంగాణ-కౌడిపల్లి

తెలంగాణ ఉద్యమకారుడు కామ్రేడ్ స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి వర్ధంతి వేడుకలు శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. కిషన్ రెడ్డి ఆరోవ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి , నర్సాపూర్ తాజా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గ రాజకీయ ప్రముఖులు బంధువులు స్నేహితులు భారీ సంఖ్యలో హాజరై కిషన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషన్ రెడ్డి మహోన్నతమైన వ్యక్తి జాతీయ శ్రామిక వేతన సవరణ కమిటీ చైర్మెన్ గా, తెలంగాణ రాష్ట్ర సాధనలో రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడిగా, కొనసాగి రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. అలాగే నర్సాపూర్ డివిజన్ సాధనలో ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు ఆయన ఆశయలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, రాష్ట్ర నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు సుజాత , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ ,కరుణాకర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు ,సుదీర్ రెడ్డి,మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మెన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ,వైస్ చైర్మెన్ చిలుముల చిన్నంరెడ్డి ,మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ జాతీయ నాయకుడు చర్ల మనిదీప్, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘము కార్య వర్గ సభ్యుడు కౌడ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజు నాయక్, రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, నాయకులు గంగాధర్, పుండరికం గౌడ్ ,మట్ట నీరజ రెడ్డి, నియోజకవర్గస్థాయి ప్రముఖులు, నాయకులు, స్నేహితులు, బంధువులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో నకిలీ మందులు

- కాలం చెల్లిన మందులతో రైతులకు తీవ్రమైన అన్యాయం
- నకిలీ మందులతో మోసపోయిన ప్రభాకర్ అనే రైతు



నవతెలంగాణ-తూప్రాన్: పొలంలో చల్లినా పనిచేయని గడ్డి మందులి నష్ట పోయానని పరిహారం ఇప్పించాలని రైతు డిమాండ్ చేశారు. న్యాయం చేయాలని రైతు అధికారులను కోరారు. గడ్డి నివారణ మందు పని చేయకపోవడంతో బాధితుడు తనకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఫర్టిలైజర్ దుకాణం ముందు నిరసన వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే రైతు గత నెల 29వ తేదీన తూప్రాన్‌లో శ్రీ నటరాజ్ ట్రేడర్స్‌లో నాలుగు ఎకరాలకు గడ్డి నివారణ మందు ఇవ్వాలని కోరగా యజమాని బసగ్రీన్, రీబాక్ గడ్డి మందును రూ. 5600 కొనుగోలు చేశానని చెప్పారు. గడ్డి మందు పొలంలో చల్లిన గడ్డి తుంగ చనిపోకపోవడంతో ఈ విషయమై షాపు యజమానికి, తూప్రాన్ వెల్దుర్తి మండల అగ్రికల్చర్ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపాడు. షాపు యజమాని కంపెనీ వారిని పిలిపించాడని కంపెనీ వారు తన పొలాన్ని పరిశీలించి ఈ గడ్డి మందు తుంగకు పని చేయదని వేరే మందు చల్లాలని కంపెనీవారు చెప్పారని రైతు ప్రభాకర్ తెలిపాడు. వ్యాపారి ఇచ్చిన గడ్డి మందును తాను పూర్తి నమ్మకంతో చల్లితే గడ్డి చనిపోకపోవడంతో తాను తీవ్రంగా నష్టపోయానని నష్ట పరిహారం ఇప్పించాలని శనివారం ఉదయం దుకాణం ముందు నిరసన వ్యక్తం చేశారు. దుకాణం ముందు కూర్చొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో దుకాణాలను యజమాని అయితే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకోమని ఎవరికైనా ఫిర్యాదు చేసుకో అని రైతుతో దురుసుగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని ఆవేదన చెందారు. అంతేకాక నాపై దురుసుగా ప్రవర్తించారని దీంతో శ్రీనటరాజ్ ట్రేడర్స్ యజమానిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపాడు. తూప్రాన్‌లోని రైతు వేదిక వద్ద గల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్దకు వెళ్లగా అక్కడ ఉన్న అధికారి తన దరఖాస్తును తీసుకోనని చెప్పారని రైతు ప్రభాకర్ మీడియాతో చెప్పాడు. గడ్డి మందు వల్ల తన పొలం గడ్డి చావలేదని తనకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలని, నటరాజ ట్రేడర్స్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు రైతు ప్రభాకర్ మీడియాతో తెలిపారు.

కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

గతంలో ప్రభుత్వము నూతన మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే మెదక్ జిల్లా నిజాంపేటను నూతన మండలంగా ఏర్పాటు చేశారు. మండలాలతోపాటు నూతన గ్రామ పంచాయతీలను కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆ గ్రామపంచాయతీలో నూతనంగా రేషన్ షాపులను ఏర్పాటు చేయలేకపోయారని, ఆయా గ్రామాల తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులు వాపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వము నూతనంగా రేషన్ షాపులను ఏర్పాటు చేస్తున్నామని కొత్త రేషన్ కార్డులను కూడా జారీ చేస్తామని చెప్పడం జరిగింది. నూతనంగా జడ్చెరువు గ్రామపంచాయతీ ఏర్పాటు చేశారు. కానీ రేషన్ షాపు మంజూరు చేయలేదు. రజాక్ పల్లి, కాసింపూర్, కాసింపూర్ తాండ, గ్రామాల ప్రజలు కల్వకుంటకు కాలినడకన వెళ్లి రేషన్ బియ్యం తీసుకొచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని, దాదాపు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లే పరిస్థితి ఉన్నదని అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. షౌకత్ పల్లి వడ్డెర కాలనీ, షౌకత్ పల్లి తాండ ప్రజలు తిప్పనుగుల గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే పరిస్థితి దాదాపు రెండు కిలోమీటర్లు దూరం నడిచి తీసుకొచ్చుకునే పరిస్థితి. అధికారులు స్పందించి వెంటనే నూతనంగా రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పేదలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా

- మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

పేద ప్రజలకు అండగా ఉండి ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంనికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి పద్మ, బాలయ్య కూతురు అఖిల వివాహానికి శనివారం పుస్తె మట్టెలుతోపాటు చీరను మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలే తమకు సర్వస్వం అని, వారికి ఎప్పుడు అండగా ఉంటానని ,పదవులు కవు శాశ్వతం పేద ప్రజల సమస్యలను తీర్చడం నా లక్ష్యం అన్నారు. పేద ప్రజలకు ఏప్పుడు ఏ కష్టం వచ్చినా వారికి వెన్నంటానని అన్నారు. చేగుంట ఎంపీపీగా పనిచేసిన పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అన్ని గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, అలాగే పేదల కోసం సేవా కార్యక్రమాలు కూడా చేపట్టానని, తమను ప్రజలందరూ ఆశీర్వదించారని, ఇప్పుడైనా, ఎప్పుడైనా పేద ప్రజలకు వెన్నంటి ఉంటానని, వారికి ఏ ఆపద వచ్చినా తమను సాంప్రదించాలని ఎల్లవేళలా ఆదుకుంటానని తెలిపారు. ఏ పని చేసినా ప్రజల కోసం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచయ్య, నర్సింలు, సత్యనారాయణ, కుమ్మరి కుమార్, పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం

- ఏ.సింహారెడ్డి



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విషయాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఏ.సింహారెడ్డి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అధ్వర్యంలో జరిగిన చంద్రయాన్-3 ప్రయోగంలో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ను చంద్రునిపై విజయవంతంగా దింపిన రోజును గుర్తిస్తూ, భారత ప్రభుత్వము ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో, భౌతిక శాస్త్ర విభాగం నుంచి ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, విద్యార్థులకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆవిర్భావము, అభివృద్ధి విజయాలపై ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శరత్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన భారతదేశం అంతరిక్ష రంగంలో ప్రపంచంలోనే అత్యుత్తమ స్థానాన్ని సంపాదించేందుకు వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలియజేశారు. మన కళాశాల విద్యార్థులు కూడా భౌతిక శాస్త్రంలో మంచి ప్రావీణ్యమును సాధించి, భవిష్యత్తులో అంతరిక్ష రంగంలో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు సుధారాణి, టీఎస్ కేసీ మెంటర్ అంజయ్య, భౌతిక శాస్త్ర విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

నీటి ఎత్తిపోతల పథకానికి గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్‌గా నామకరణం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘం సమావేశంలో శనివారం ఉదయం 11.00 గంటలకు చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి క్రిష్ణ ముదిరాజ్ అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హల్దీ వాగుపై ఉన్న కిష్టాపూర్ డ్యాం దగ్గర ఏర్పాటు చేసిన నీటి ఎత్తిపోతల లిఫ్ట్ ఇరిగేషన్‌కు "గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్" గా ఏకగ్రీవంగా కౌన్సిల్ సమావేశంలో నామకరణం చేశారు. తూప్రాన్ ముద్దుబిడ్డ, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ అలియాస్ గుమ్మడి విఠల్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన కిష్టాపూర్ హల్దీ డ్యాం పై ఎత్తిపోతల పథక ద్వారా డ్యామ్ నుంచి తూప్రాన్ పెద్ద చెరువులోకి పంపుల ద్వారా నీటిని ఎత్తిపోసే పథకానికి తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్‌గా నామకరణం చేయడంతో తూప్రాన్ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. పట్టణంలోని 4వ వార్డులో గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని, అల్లాపూర్, బ్రాహ్మణపల్లి జాతీయ జెండాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఇటీవల పెరిగిన ఆస్తి పన్నులను తగ్గించడానికి ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపించాలని మొదలగు వాటిని తీర్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం | 25 ఆగస్టు 2024 | www.navatelangana.com

చేర్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప అధ్యక్షతన జరిగింది. పట్టణంలో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు చైర్ పర్సన్ తెలిపారు. అదేవిధంగా పట్టణంలో శానిటేషన్ మెరుగు పరచడానికి, బతుకమ్మ ఉత్సవాలకు చెరువు వద్ద ఏర్పాట్లు, బోనాల ఉత్సవాల ఏర్పాట్ల కోసం తీర్మానం చేసి ఆమోదం తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి బట్టలుతో పాటు శానిటేషన్ వస్తువులను అందించాలని, సిబ్బందికి నెలసరి వేతనం రూ.1000 పెంచాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.నాగేందర్, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి లీల,సందుల సురేష్, ముస్త్యాల తార, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ జె. ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

హరీశ్‌రావును విమర్శించే స్థాయి మీకు లేదు

- సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ మల్లికార్జున్

నవతెలంగాణ-సిద్దిపేట



నిన్న మొన్న బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరి, రెచ్చిపోయి ప్రెస్ మీట్లు పెట్టి మాజీ మంత్రి, హరీశ్ రావును విమర్శిస్తూ రకరకాలుగా మాట్లాడుతున్నారని, విమర్శించే స్థాయి మీకు లేదని సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ మల్లికార్జున్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ మిట్టింగుల్ లో హరీశన్న నాకు దేవుడితో సమానం, కరోనా బారిన పడిన నన్ను కాపాడిన దేవుడని చెప్పి, ఇప్పుడు తప్పుగా మాట్లాడుతున్నారని, ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ ట్రోఫీ గురించి మాట్లాడే నైతిక హక్కు ఈ వార్డు కౌన్సిలర్ భర్తకు లేదు అన్నారు. కేసీఆర్ ట్రోఫిలో విన్నర్స్, రన్నర్స్‌కు నగదు బహుమతులు ఇవ్వ లేదని సాక్షాలు ఉంటే బయట పెట్టాలన్నారు. ఎందరినో రాష్ట్రస్థాయి క్రికెటర్లుగా ఉపయోగపడిన స్టేడియం, క్రీడా ప్రాంగణం మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకరుల తల్లిదండ్రులు మహేష్. తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

నవతెలంగాణ-కొండపాక



ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలతో విద్యార్థులకు అన్ని అంశాల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని కుకునూరుపల్లి మండల నోడల్ ఆఫీసర్(ఎం ఎన్ ఓ)బి. సత్తయ్య ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరీక్షించారు. ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న ఎల్ఎఫ్ఎల్ ఉన్నత పాఠశాలలో ఎల్ఐపీ కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యార్థుల స్థాయిలను పెంపొందించాలన్నారు. అందరు విద్యార్థులు భాషాభివృద్ధి, చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా బోధన సాగాలన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా అంశాలను పెంపొందించాలన్నారు. గుణాత్మక విద్యను అందించాలన్నారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. మండలంలోని తిప్పారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ముద్దాపూర్, మంగోల్ ప్రాథమిక పాఠశాలలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీ సంతోష్, తిప్పారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ బహదూర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నవవధువుకు పుస్తెమెట్టెలు అందజేసిన గోలి సంతోష్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్‌లో శనివారం కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ అధ్వర్యంలో నవ వధువు నవనీత వివాహానికి పుస్తె మట్టెలు, చీర, సారే, గాజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 డి గవర్నర్ నగేష్ పంపాటి మాట్లాడుతూ గోలి సంతోష్ సేవలు అభినందనీయం అని నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసే కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ సేవ నిరతి కలిగి ఉండాలని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రాంతంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.

గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

- చేబర్తిలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గర్భిణిలకు అంగన్‌వాడీలో సీమంతాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐసీడీఎస్ సూపర్ వైజర్ దెబోరా రాణి మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని అందించి, గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి పుట్టింటి కానుక పేరుతో పండ్లు వస్త్రాలు పెట్టి గౌరవించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాణి, స్వప్న, అయా లలిత, గర్భిణిలు, బాలింతలు, తదితరులున్నారు.

నిరంతర కృషితోనే ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-కొండపాక



లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతర కృషి అవసరమని దానితోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని వీఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కొండపాక బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్ నాయక్ అన్నారు. నో బ్యాగ్ డే సందర్భంగా శనివారం పాఠశాలలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య అందుతుందని నాణ్యమైన విద్యతో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్తారన్నారు. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గుర్తింపు కార్డు, బెల్టు లను అదేవిధంగా పాఠశాల అవసరాల కోసం బీరువాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ యాద లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, హారతి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాల మల్లయ్య, సత్యలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అప్రమత్తతోనే సైబర్ నేరాలు నియంత్రించొచ్చు

- దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్.

నవతెలంగాణ- రాయపోల్



సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం సూరం పల్లి గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకం, మహిళల రక్షణ, షీ టీమ్స్ పనితీరు వంటి అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. యువత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిసకావద్దన్నారు. డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ బాధితులకు అందజేత

నవ తెలంగాణ -రాయపోల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించడం జరిగిందని దౌల్తాబాద్ ఏఎస్ఐ బిఖ్యా నాయక్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన దాసరి రవి తన మొబైల్ పోగొట్టుకున్నారు. బాధితులు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా వారి వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తుల నుంచి ఫోన్‌లు స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న బాధితురాలికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. పోలీసుల సేవల పట్ల ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొనిపోయిన, వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులోకి వస్తున్న సాగునీరు

- వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు







నవతెలంగాణ -గజ్వేల్

ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయడంతో సాగునీరు రైతులకు అనుకూలమైన చోట అందుతున్న నేపథ్యంలో అదేవిధంగా

కురుస్తున్న వర్షాలకు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ప్రాజెక్టులోకి గోదావరి జలాలు విడుదల చేయడంతో వరి సాగు చేస్తున్న రైతుల్లో మరింత నమ్మకం కుదిరింది. బావి బోరుల ఆధారంగా పంటలు పండుతాయని రైతులు ఆశిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల ఎకరాలలో వరి సాగు అవుతుందని అధికారులు అంచన వేగా ఇప్పటివరకు సుమారు రెండు లక్షల 50 వేల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. జిల్లాలో చాలామంది రైతులు దీర్ఘకాలిక పంటలను ముఖ్యంగా సన్నా పొంగడాలను ఎంపిక చేసుకున్నారు. పంట కాలం పరిమితి 180 రోజులు అంటే నవంబర్, లేదా డిసెంబర్ మాసంలో కోతకు వచ్చే అవకాశం ఉంది. అక్టోబర్ మాసంలో వరి పాలు తాగే సమయంలో ఎక్కువగా సాగునీరు అవసరం ఉంటుంది ఈ సమయానికి వర్షాలు తగ్గుముఖం పట్టి రైతులు ఆందోళన చెందే అవకాశం ఉంది. అయితే రైతులు ఎప్పటినుండే చెరువుకుంటలను సాగునీటి నీరుతో నింపేసుకుంటున్నారు. అప్పుడు సాగునీరు బోర్ల ద్వారా అందించేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

జిల్లాలో 1.60 లక్షల బోరులు

ప్రస్తుతం జిల్లాలో 1.60 లక్షల బోర్లు ఉండగా ప్రతిరోజు 5 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఖర్చు అవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం విద్యుత్ అధికారులు విద్యుత్తు వినియోగంపై అప్రమత్తంగా ఉండి రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇది ఇలా ఉండగా పంపుల ద్వారా గోదావరి ఎత్తిపోతల ప్రారంభించడంతో జిల్లాలోని జలాశయం లో నీటి నిలువలు పెరిగాయి. 6600 క్యూసెక్కుల నీటి పంపింగ్ లక్ష్యంగా గత వారం రోజుల క్రితమే ఎత్తిపోతల ప్రారంభించారు. ఒక్కొక్క ప్రాజెక్టు వద్ద రెండేసి పంపులు నడిపిస్తున్నారు. మల్లన్న సాగర్ లో 1.27 టీఎంసీల నీటిమట్టం పెరిగింది. ఇక్కడ నుంచి కొండపోచమ్మ జలాశయంకు 2500 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నారు. అక్కడి నుంచి సంగారెడ్డి, రామాయంపేట, తుర్కపల్లి, జగదేవ్పూర్ తదితర కాలువలకు 170 సూషకుల నీటిని విడుదల చేస్తున్నారు. రైతులు కాలువలు నుంచి పైపులు వేసుకొని చెరువు కుంటలు నింపేసుకుంటున్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల, వర్గల్ ములుగు, జగదేవ్పూర్, మిరుదొడ్డి, రాయపోల్, దౌల్తాబాద్, కొమరవెల్లి, మద్దూర్, కొండపాక తదితర మండలాల్లో రైతులు వరి పొలాలలో యూరియా, మందులను పిచికారి చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలకు రైతులకు కొంత ఊరట కలిగింది. వర్షాలు ఆలస్యంగా కురిసిన రైతులకు కొంత నమ్మకం కలిగిందని రైతులు పేర్కొంటున్నారు. -సిద్దిపేట జిల్లాలో పత్తి, మొక్కజొన్న, వరి ఇతర పంటలు సాగు చేస్తున్నారు. మొదటగా పత్తి ఉండగా రెండో వరి సాగు మూడోది మొక్కజొన్న సాగు ఉన్నది. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తున్నారు. దీనికి అనుగుణంగా పంటలు సాగు చేస్తూ మందులను కూడా మోతాదులో వాడకం ను వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. గజ్వేల్ ప్రాంతంలో రెండు రోజులకొకసారి వర్షాలు కురుస్తుండటంతో పంటలపై రైతులు ఆశలు చిగురించాయి. చివరి దశ వరకు ఇలాగానే కొనసాగితే కొంత రైతులు ఆర్థికంగా లాభపడే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు.

కుక్కల బెడద నివారణ కోసమే ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్ర మొత్తం మీద పిచ్చి కుక్కల వల్ల చాలా మంది చిన్న పిల్లలు, పెద్దవారు ఎంతగానో ఇబ్బందులు గురవుతున్నారని, కుక్కల బెడద నివారణ కోసమే ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసి నట్లు జిల్లా అదనపు కలెక్టర్ గరమా అగర్వాల్ అన్నారు. శనివారం సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యలయ ప్రాంగణంలో వీది కుక్కల నియంత్రణ కేంద్రంను సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రంలో కుక్కల ఆపరేషన్ చేసే విధానం గూర్చి పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు. ప్రస్తుతం 20 కుక్కలకు ఆపరేషన్ చేసినట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. అలాగే కుక్కల ఆశ్రమంను చూశారు. కేంద్రం పరిసరాలు, లోపల ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చేసుకోవాలని సూచించారు. కేంద్రం ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా అందరితో కలిసి మొక్కను నాటారు. అనంతరం ప్రక్కన గల ప్రాంతీయ పశు వైద్యశాల లోపల మెడిసిన్ విభాగం, మైనస్ సెల్సియస్ డిగ్రీ భద్రపరిచే వీర్యకణాల పరికరం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో వీధి కుక్కలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించడానికి ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ పున్ణ ప్రారంభిస్తున్నామని అన్నారు. కుక్కల బెడద ఉందని సమాచారం అందిస్తే వాటిని ప్రత్యేక వాహనం లో పట్టుకొని కేంద్రానికి తీసుకువచ్చి ఎస్ఓపీ ప్రకారం వాటికి స్టెరిలైజేషన్, సర్జరీ చేసి ఇక్కడ కొన్ని రోజులు ఆశ్రమంలో విశ్రాంతి కొరకు ఉంచి ఆ తర్వాత వాటిని ఎక్కడ తెచ్చారో ఆ ప్రాంతంలో విడిచిపెడతారని తెలిపారు. దీని ఫలితం గర్భం రాదని రానున్న రోజుల్లో కుక్కల బెడద అనేది లేకుండా పోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సిద్దిపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న కుక్కలకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఇక్కడే చేయనున్నట్లు తెలిపారు. వీధి కుక్కలతో ప్రజలు ఎవరైనా ఇబ్బంది ఎదుర్కొంటే మున్సిపల్ అధికారులకు కానీ, ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్వాహకులకు గాని సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. రానున్న రోజుల్లో ఈ కేంద్రాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని సూచించారు. ,ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రేరణ, పశు వైద్యాధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన తాజా మాజీ సర్పంచులు

- ముంపు గ్రామాల సమస్యలపై వినతి పత్రం అందజేత
- వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వేడుకోలు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ముంపు గ్రామాలను గ్రామపంచాయతీలుగా కొనసాగించాలని మున్సిపల్‌లో విలీనం చేస్తే నిర్వాసితులకు పన్నుల భారం ఎక్కువవుతుందని మల్లన్న సాగర్ ముంపు గ్రామాల తాజా మాజీ సర్పంచులు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిని కోరారు శనివారం గజ్వేల్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగి ఉండి ఇంకా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ రాని వారికి ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఒంటరి మహిళలు, ఒంటరి పురుషులకు సంబంధించి ఎలాంటి పునరావాస ప్యాకేజీ ఇప్పటివరకు ఇవ్వలేదని వివరించారు. వారికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ఇచ్చే ఆదుకోవాలని నిర్వాసితులకు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. పునరావాస కాలనీలో ఇంకా అపరిష్కృతంగా ఉన్న మౌలిక సదుపాయాలను(సీసీ రోడ్లు డ్రైనేజీలు) కల్పించాలని కోరారు. నిర్వాసితులకు బే షరతుగా రుణమాఫీ చేయాలని, ఆర్అండ్ఆర్ కాలనీ వేములగట్, ఎర్రవల్లి, సింగారం, పల్లెపాడు గ్రామాలకు స్మశానవాటిక ఏర్పాటు చేయాలన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో ముఖ్యంగా లక్ష్మాపూర్, ఏటీగడ్డ కిష్టాపూర్, వేములఘాట్ లో ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ ఆర్ అండ్ ఆర్ స్కూల్ 2022- 23 సంవత్సరంలో ఏర్పాటు చేశారన్నారు. కొత్తగా ఏర్పడ్డ స్కూల్లో సైన్స్ ల్యాబ్, ఫర్నిచర్ సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ కొల్చేల్మె స్వామి, బ్రాహ్మణ బంజేరుపల్లి తాజా మాజీ సర్పంచ్ మద్దూరి రాము, వేములఘాట్ తాజా మాజీ ఉప సర్పంచ్ బాలకిషన్, వేములఘాట్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పల్లిపాటి కనకయ్య, ఘనపురం మల్లేశం, మైసని రాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు లేని, 2 లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుంది

- ఏఈఓ అనూష



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో రైతులకు రుణమాఫీ 2024లో భాగంగా రేషన్ కార్డు లేని, 2 లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని గజ్వేల్ మండలం అమ్మదీపూర్ వ్యవసాయ అధికారి ఏఈఓ అనూష అన్నారు. గజ్వేల్ లో శనివారం ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతులు, కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయవలసి ఉన్న, ఆధార్ లో లోన్ లో పేరు తప్పు ఉన్న వాళ్ళు అంటే 2 లక్షల లోపు రైతులు ఎవరైనా ఉన్నారో వాళ్ళకి ఈ సమస్య ఎమైనా ఉన్నా కూడా జిరాక్స్ కాపీలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ అధికారులము మీ ఇంటి వద్దకు వచ్చి యాప్ ద్వారా కుటుంబ నిర్ధారణ చేస్తాము కావున ఈ రేషన్ కార్డు లేని రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దు. అదేవిధంగా రైతు కుటుంబానికి బ్యాంక్ లో రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు ఆ రెండు లక్షల పైన ఉన్న డబ్బుని ఎప్పుడు కట్టాలి, ఎలా కట్టాలి అనే విషయాన్ని ప్రభుత్వము విధివిధానాలు విడుదల చేసిన తర్వాత రైతులకు తెలియజేస్తామన్నారు. రైతులు వేచి ఉండవలసిందే కోరుతున్నాం అని తెలియజేశారు. అంతేకాకుండా ఏ సమస్యలున్నా ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకొని అహ్మదిపూర్ రైతు వేదిక దగ్గర కి వచ్చినట్టయితే సమస్యను రాసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ 2024 వర్తిస్తుందన్నారు.

ప్రత్తిలో గులాబి రంగు పురుగు నివారణ పై అవగాహన సదస్సు






నవ తెలంగాణ-గజ్వేల్,జగదేవ్పూర్

ప్రత్తి పంట పరిశీలన చేసి 170 మంది రైతులకు ఉచితంగా లింగాకర్షక బుట్టల పంపిణీ చేయడం జరిగింది. శనివారం గజ్వేల్ మండలంలో పిడిచెడ్ గ్రామంలో, జగదేవ్పూర్ మండలం ఛాట్లపల్లి గ్రామంలో జాగృతి ప్రాజెక్టులో భాగంగా ఎల్డీసీ బాయిర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్తిలో వచ్చు గులాబి రంగు పురుగు యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్డీసీ కంపెనీ ప్రతినిధి అఖిలేశ్ మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నదని రైతులు విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగాకర్షక బుట్టలు అమర్చి వరసగా 3 రోజులు బుట్టలలో 8 తల్లిరెక్కల పురుగులు పడడం గమనించిన లేదా 10 శాతం గుడ్డి పూలు లేదా 10శాతం పురుగు ఆశించిన కాయలు గమనించిన వెంటనె సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గుడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి. మందులు ఉదయం పూట 10 గం లోపు గాని సాయత్రం 7 గంలోపు గాని పిచికారీ చెయ్యాలని తెలిపారు. గులాబీ రంగు పురుగు నివారనకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోఏట్ 0.5 గ్రా లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా క్వినాలోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి కొట్టాలని సూచించారు. బేయర్ క్రాఫ్ సైన్స్ మేనేజర్ డి. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ పంట చివరి దశలో మాత్రమే క్లోరోపైరిఫాస్ సైపర్ మెత్రిన్ 2 మిలీ లేదా ప్రొఫెనోఫాస్ సైపర్ మెత్రిన్ 2 మిలీ లీటరు నీటికి కలిపి కొట్టాలని అన్నారు. ప్రత్తి పంటను తీసిన వెంటనే గొర్రెలు, మేకలు పశువులను మేపాలని, ప్రత్తి పంటను నీరు పెట్టి, ఎరువులు వేసి పంట కాలాన్ని పొడిగించ వద్దని చెప్పారు. ప్రత్తి మోళ్లను నిలువ చేయవద్దు అని సూచించారు. ప్రత్తి పంట తీసిన వెంటనే రబి లో మొక్కజొన్న వేసుకుని అదేవిధంగా ప్రతి ఒక్కరూ లింగాకర్షక బుట్టలు పెట్టి పంటను కాపాడుకొని మంచి దిగుబడి పొందాలని చెప్పారు. దేశపాండే ప్రతినిధి సతీష్ మాట్లాడుతూ పత్తి నాణ్యత కాపాడుకొని మంచి దిగుబడి పొందాలని చెప్పారు అదేవిధంగా ప్రత్తి పంటను జనవరి తరువాత ఉంచుకోవద్దు అని చెప్పారు. అదేవిధంగా ప్రత్తి పంటను రోటోవేటర్ సహాయంతో తీసి వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాఫ్ సైన్స్ మేనేజర్ డి.లక్ష్మి నారాయణ, ఎల్డిసి కంపెనీ ప్రతినిధి రాఘవరెడ్డి, దేశపాండే ప్రతినిధి సతీష్ , అనుపమ, టీమ్ రైతులు సుమారు 110 రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 110 మంది రైతులకు ఉచితంగా 8 చొప్పున లింగాకర్షక బుట్టలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

బాట లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

- నేటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహణ



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలం గణేశపల్లి గ్రామములో ప్రహ్లాదడం, బాట లక్ష్మీనారసింహ స్వామి , భక్తుల యొక్క కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారమై వెలసి ఉన్నారు. సుమారు ఐదు వందల ఏళ్ల పూర్వము నుంచి ఈ ఆలయములో లక్ష్మీనారసింహ స్వామి వారితో పాటు గనుదాళ్వారు, అంజనేయస్వామి, శివలింగం, కాలభైరవుడు మొదలగు దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. 2024 ఆగస్టు29 గురువారం రోజున విశ్వక్సేన ఆరాధన, స్వస్తి పుణ్యాహావాచనం, రక్షాబంధనం, దీక్షాదారణ, పంచగవ్యప్రాశన, గ్రామ తోరణం, మృత్స్యం గ్రహణము, అంకూరారోపణము. ద్వజారో హనము, మంటపారాధన, హారతి, మంత్ర పుష్పము, తదుపరి తీర్థ ప్రసాద వితరణ.ఏకాంతసేవ కార్యక్ర మములు. 2024 ఆగస్టు 30 శుక్రవారము రోజున సుప్రభాత సేవ, ఆరాధన, బాలభోగము గోపూజ, మంట పార్చన, స్వామి వారికి పంచామృత అభిషేకము అలంకరణ, శ్రీ భక్తాంజనేయ స్వామికి, గరుడాళ్వారుకి అభిషేక అలంకరణములు. అగ్ని ప్రతిష్టాపన (హెూమము) మంటప ఆవాహిత దేవతా హవనము, స్వామివారి మూల మంత్ర సహిత పంచసూక్త, రుద్ర హవనములు. ఆజ్య పూర్ణాహుతి రాజబోగము. తదుపరి తీర్థ ప్రసాద వితరణ. మంటపార్చన స్వామివారికి సాయం. తిరువారాధణ, శ్రీవిష్ణు నృసింహ్మ సహస్రనామ పారాయణ హెూమములు ఏకాంత సేవ తీర్థ ప్రసాద వితరణ భజన కార్యక్రమములు. 2024 ఆగస్టు 31 శనివారం రోజున ప్రభాతసేవ, తిరువారాధన, బాలభోగం శివుడికి మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకము, స్వామి వారి మూల మంత్ర సహిత మంటప హెూమములు, మహా పూర్ణాహుతి బిలి హరణలు. ఉదయం 11.00 గంటలకు భాట లక్ష్మీ నారసింహ్మ స్వామీ వారి తిరుకళ్యాణ మహోత్సవము, ఆశీర్వచనం , అన్న సమారాధన. స్వామి వారి పల్లకి సేవ (ఊరేగింపు) తదుపరి ఆలయ ప్రవేశము ధ్వజఆవ రహనము, ఏకాంతసేవ, తీర్థ ప్రసాద వితరణ. భజన కార్యక్రమమాలు కలవు. అనంతరం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడును. ఈ కార్యక్రమా లకు ఆలయ మహారాజ పోషకులు, కే.శే మణికొండ భూపతి రావు- చంద్రమ్మ ప్రజ్ఞాపూర్ కుటుంబ సభ్యులు, కోత్తూరి రాజు- పుష్ప నీల ఎర్రగడ్డ హైదరాబాదు వారు, ముఖ్య అధితులుగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిశ్ రావు, ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎస్డీడీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండుగౌడ్, మాజీ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కారుణాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచులు తదితరులు హజరు కానున్నట్లు తెలిపారు. ఈ కాళ్యాణ మహోత్సవ వేడుకలు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని, తీర్థం ప్రసాదములు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.


- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
  ఆలయ అర్చకులు రేణుకుంట ఉపేందర్



బాట లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. దాతలు ఆలయ అభివృద్ధి సహకరించాలి వారు కోరారు.

కేసీఆర్ రూ.లక్ష రుణమాఫీ చేశారా..?

- హరీశ్ రావు రుజువు చేస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తా
- డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్


గత ప్రభుత్వంలో రూ.లక్ష రుణమాఫీ ప్రకటించి మూడు విడుతలుగా చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటని డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం గజ్వేల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ మూడు విడతల్లో పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్కు ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 లోపు మూడు విడుతల్లో చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ రూ. లక్ష చేస్తానని రైతులను నానా ఇబ్బందుల గురిచేశారని మండిపడ్డారు. రూ.లక్ష మాఫీ చేశామని హరీశ్ రావు గొప్పలు చెప్పుకొంటున్నారని సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతంలో ఎంతమందికి చేశారో లక్ష రుణమాఫీ హరీశ్ రావు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రూ. లక్ష రుణమాఫీ జరిగినట్లయితే ఇది హరీశ్ రావు రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని పేర్కొన్నారు. ఒకవేళ రుజువు చేయకపోతే హరీశ్ రావు రాజకీయ సన్యాసానికి సిద్ధ మా అని ప్రశ్నించారు. కొందరు నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని నియోజకవర్గానికి ఆ వ్యక్తులు ఏమి ఒరగబెట్టారని ప్రశ్నించారు. సిద్దిపేటలో రూ.లక్ష రుణమాఫీ ఎంతమంది రైతులకు చేశారో హరీశ్ రావు చర్చకు రావాలని సవాల్ విసిరారు. మాటలు చెప్పడం తప్ప హరీశ్ రావుకు చేతలు చేతకాదని అన్నారు. సీఎం పదవి పోయి గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండి కనీసం గజ్వేల్ పట్టణానికి వచ్చి స్థానిక ప్రజల అందుబాటులో ఉండాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో 23,000 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని చెప్పారు. కొందరికి రేషన్ కార్డు ఆధార్ కార్డు తో పాటు ఇతర సమస్యలతో రుణమాఫీ కాలేకపోయిందని వ్యవసాయ అధికారులు వారికి చేయించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కన్న యాదవ్ తదితరులున్నారు.

మూడో స్థానం నిలిచిన అక్కెనపల్లి మోడల్ స్కూల్



నవతెలంగాణ-నంగునూరు: మోడల్ స్కూల్స్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్ నిలిచింది. మార్చి-2023 ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్ 100 శాతం, సెకండియర్ 99 శాతం ఫలితాలు సాధించారు. రాష్ట్ర స్థాయిలో మొదటి 3వ స్థానంలో నిలిచినందుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఇ.నరసింహారెడ్డి, అడిషనల్ డైరెక్టర్లు లింగయ్య, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస చారి చేతుల మీదుగా పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ శనివారం హైదరాబాద్ లో అందుకున్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక: సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేసుకున్న నాలుగు మొబైల్ ఫోన్లను శనివారం దుబ్బాక పోలీస్ స్టేషన్ లోఎస్ఐ వీ.గంగరాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన శంకర్, లచ్చపేటకు చెందిన యాదవ రెడ్డి, మల్లాయిపల్లి వార్డుకు చెందిన కనకరాజు, రామక్కపేటకు చెందిన స్వామి తమ ఫోన్లను పోగొటుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయడం జరిగింది. చోరీకి గురైన ఫోన్లను పలు ప్రదేశాల నుండి రికవరీ చేసిన దుబ్బాక పోలీసులు శనివారం బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్ అమరెందర్ ఉన్నాడు.

రుణమాఫీ పై ఆందోళన వద్దు



నవతెలంగాణ-మర్కుక్

రూ. 2 లక్షల రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని , రేషన్ కార్డు లేని, రైతులకు కూడా కుటుంబ నిర్ధారణ చేసి అర్హులైన రైతులను గుర్తించి రుణమాఫీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి డా. టి నాగేందర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ లో రూ.2 లక్షల పైనున్న రైతుల కుటుంబ నిర్ధారణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రుణమాఫీ కానీ రైతులు కుటుంబ నిర్ధారణ గురించి కొత్తగా యాప్ ప్రభుత్వం తీసికోచ్చిందన్నారు. రైతులకు రెండు లక్షల పైన ఉన్న డబ్బుని ఎప్పుడు కట్టాలి, ఎలా కట్టాలి అనే విషయాన్ని ప్రభుత్వము విధివిధానాలు ఖరారు చేసిన తర్వాత రైతులకు తెలియజేస్తామని తెలిపారు. రైతులు ఓపిక పట్టాలని ఏ సమస్యలున్నా ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లు తీసుకొని మర్కుక్ రైతు వేదికలో, వచ్చినట్టయితే మీ సమస్యను మేము రాసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ 2024 వర్తిస్తుందన్నారు.

నవతెలంగాణ

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 25 ఆగస్టు 2024 | www.navatelangana.com

ఎస్సీ, ఎస్టీ కేసు పై ఏసీపీ విచారణ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కేసు పై శనివారం సిద్దిపేట ఏసీపీ జి.మధు విచారణ చేపట్టారు.ఈ నెల 3 న ముండ్రాయి గ్రామానికి చెందిన కల్లాటి గిరిబాబు భూమి, జాగ విషయములో అదే గ్రామానికి చెందిన గుండెల్లి రాములుతో గొడవ జరిగింది. కల్లాటి గిరిబాబు ఫిర్యాదు మేరకు గుండెల్లి రాములు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయింది. దీంట్లో భాగంగా ఏసీపీ విచారణ చేపట్టారు. అయనతో పాటు రాజగోపాల్ పేట ఎస్ఐ ఎం.డి.ఆసీఫ్ తదితరులు హాజరైనారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో శనివారం స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ గోలి సంతోష్, లయన్ పరమేశ్వర చారి, లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవా అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 డి గవర్నర్ నగేష్ పంపాటి జన్మదినం పురస్కరించుకొని హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, లయన్ నగేష్ పంపాటి జన్మదినం సందర్భంగా గత వారం రోజులుగా వివిధ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ నగేష్ పంపాటి, లయన్ మర్రి ప్రవీణ్, లయన్ రామ్ ఫనిదర్ రావు, లయన్ శ్రీనివాస్ గౌడ్, లయన్ మల్లేశం గౌడ్, పాల్గొన్నారు.

నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఆసరా



నవతెలంగాణ-రాయపోల్

నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండారి గణేష్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామానికి చెందిన దండు నవీన్ రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొండారి రమేష్, మైసని నాగేష్, మైసని మహిపాల్, కాసా కృష్ణ, రాగి స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో బదిలీలు సహజం



నవతెలంగాణ-నంగునూరు

విధి నిర్వహణలో బదిలీలు సహజమేనని మండల వ్యవసాయ అధికారి గీత గౌడ్ అన్నారు. శనివారం నంగునూరు మండలం వెంకటాపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బదిలీ పై వెళ్ళుతున్న ముగ్గురిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నంగునూరు మండలంలోని నర్మెట, బద్దిపడగ, పాలమాకుల క్లస్టర్‌ల్లో విధులు నిర్వహించిన వ్యవసాయ విస్తరణ అధికారులు మీరాబాయి, స్రవంతి, అశోక్ లు బదిలీ పై వెళుతున్నారు. వీరి స్థానంలో నర్మెట క్లస్టర్ కు పవన్ కుమార్, బద్దిపడగ క్లస్టర్‌కు వరుణ్ వర్మ, పాలమాకుల క్లస్టర్ కు చైతన్య లు బదిలీ పై రావడంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ సంచాలకులుగా మల్లయ్య బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఈ)గా కంపటి మల్లయ్య శనివారం దుబ్బాక పురపాలిక పరిధి లచ్చపేట వార్డులోని ఏడీఈ కార్యాలయంలో బాధ్యతల్ని స్వీకరించారు. బదిలీల ప్రక్రియలో భాగంగా ఆయన నిజామాబాద్ జిల్లా భీంగల్ నుంచి దుబ్బాక కు విచ్చేశారు. ఈ సందర్భంగా నూతన ఏడీఈ మల్లయ్యకు మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రవీణ్ కుమార్, ఏఈవోలు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకుముందు ఇక్కడ ఏడీఈగా పనిచేసిన శ్యామసుందర్ మెదక్ కు బదిలీపై వెళ్లారు.

దాతల సహకారం ఎంతో అవసరం

- ఏకరూప దుస్తులు బూట్ల పంపిణీ



నవతెలంగాణ-మిరుదొడ్డి

నేటి బాలలే రేపటి భారత బావి పౌరులని ఎంఈఓ ప్రభుదాస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రవీణ్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల బూటలు పంపిణీ చేశారు. లింగుపల్లి గ్రామానికి చెందిన కిచ్చని నీలం సహాయంతో విద్యార్థులకు దుస్తులు బూట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభుదాస్ మాట్లాడుతూ పాఠశాలను మరింత అభివృద్ధి చేయడానికి దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య అందుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్, చెప్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాజిరెడ్డి పాల్గొన్నారు.


మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన నిరుపేద యాట కిష్టయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి ఖాత ముదిరాజ్ సంఘం తరుపున ఐదు వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలకాని సాయిలు, కుల పెద్దలు కొలకాని సంపత్, శ్రీనివాస్, పరమేశ్వర్, భాస్కర్, ప్రసాద్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాసం సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మద్దూరు

శ్రావణమాసం సందర్భంగా మద్దూరు మండలంలోని హనుమాన్ ఆలయంలో ఆలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య, ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శనం చేసుకున్నారు

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది యువరైతు మద్యంలో విషం కలుపుకొని సేవించి, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ముక్కపల్లి కనకయ్య (38) ఐదెకరాల భూమి సాగు చేస్తూ భార్య పిల్లలు, తల్లితో కలిసి జీవిస్తున్నాడు. మూడేళ్ల క్రితం వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్ , కిరాయిల కోసం క్వాలిస్ అప్పుచేసి కొనుగోలు చేశాడు. వ్యవసాయ పనులు సరిగా నడవక కిరాయిలు రాకపోవడంతో తిరిగి వాటిని అమ్మేశాడు. మిగిలిన అప్పును వేసిన పంట చేతికి అందిన తర్వాత తీర్చుదామనుకున్నాడు. ఐతే వ్యవసాయ భూమిలోని బోరు పని చేయకపోవ డంతో మిగిలిన అప్పు కాస్త పెరగడంతో శుక్రవారం అప్పుల బాధలు భరించలేక గ్రామ శివారులోని చెరువు కట్టపై మద్యంలో విషం కలుపుకొని తాగి ఇంటికొచ్చి స్పృహ కోల్పోయారు. దీంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేయగా కుటుంబీకులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య బుజ్జమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు. మృతునికి తల్లి, అమ్మమ్మ, భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

ప్రతీ ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుంది

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుందని, రుణమాఫీ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిద్ధంగా ఉన్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో రైతు వేదికలో గజ్వేల్ మండలం రైతులు, వ్యవసాయ అధికారులతో రుణమాఫీపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం 24 వేల మంది రైతులు ఉండగా ఇందులో 23,000 మంది రైతులకు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. మిగిలిన రైతులకు రుణమాఫీ జరుగుతుందని అయితే రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు రెండు లక్షల పైగా ఉన్న రైతులకు ప్రభుత్వం ఇంకా క్లారిటీ ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని చెప్పారు. రుణమాఫీ గాని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. తాను కూడా అందుబాటులో ఉంటానని ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలని చెప్పారు. తాము విమర్శలను పట్టించుకోమని కేవలం రైతు సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. వ్యవసాయ అధికారులు రుణమాఫీని రైతులకు పూర్తిస్థాయిలో అయ్యే విధంగా చూడాలని కోరారు. ఏ రైతులకు రుణమాఫీ కాలేదు ఆరదీసి ప్రభుత్వం దృష్టికి జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కరించాలని సూచించారు. రైతుల రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఇప్పటివరకు రైతు ఖాతాల్లోకి వచ్చినట్లు చెప్పారు. మరో రూ.13 వేల కోట్లు రావాల్సి ఉందని ప్రభుత్వం దేనిపై చర్చించి రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పార్టీ నాయకులు సర్దార్ ఖాన్, రాజు, వ్యవసాయ అధికారులు ఏడిఏ లు బాబు నాయక్, అనిల్ కుమార్, ఏవోలు నా నాగరాజు, రమణి, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ విజయ్ దివస్ గుర్తుగా బహుమతులు



నవతెలంగాణ-దుబ్బాక

కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 23న దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్ లో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగిందని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే.వెం కట కృష్ణమాచారి తెలిపారు. అందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సిద్దిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీ.జోజి చేతులమీదుగా శనివారం బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. పాఠశాలకు జాతీయ జెండాతో పాటు కొన్ని స్టీల్ గ్లాసులను బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జోజిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. డీ.కృష్ణమూర్తి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, కే.శ్రీకాంత్, బీ.నరేష్, పీ.బాలకృష్ణ, ఆర్.పద్మావతి, యం.అశోక్, వీ.శైలజ, సీహెచ్.చంద్రశేఖర్, సీఆర్ పీ టీ.నవీన్ కుమార్ ఉన్నారు.

అబద్ధపు స్టార్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హైదరాబాద్ సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకున్నా ఉన్నది తొలగించి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడతారని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అబద్ధపు స్టార్‌గా నిలిచాడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సతీష్ కుమార్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మీద దెబ్బతీస్తున్నారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహం కనుక సెక్రటేరియట్లో ఉంటే హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నేను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ముక్కు నేలకు రాస్తానని అన్నారు. అబద్ధాల మాటలు మానుకోవలని మాజీ ఎమ్మెల్యేలకు సూచించారు. నిజాలు తెలియని కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ గా మార్చి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మీద దెబ్బతీసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి హుస్నాబాద్ ప్రాంత ప్రజలను, రైతాంగని నిండా ముంచిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.రైతు రుణమాఫీని ప్రతి రైతుకు అయ్యేంతవరకు మా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

రుణమాఫీపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం తగదు



నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీపై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి అన్నారు. శనివారం అక్కన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని చెబు తున్నటువంటి బీఆర్ఎస్ నాయకులకే పూర్తిస్థాయి 2 లక్షల రుణమాఫీ అయిందని ఆరోపించారు. ధర్నాలో రైతులెవ రూ పాల్గొనలేదని అన్నారు. అందులో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ అయిందని, అయినా వారికి చిత్తశుద్ధి లేకుండా విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వమని, రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఈ దేశంలోనే ఎక్కడ లేదని ఆరోపించారు. ఇలా దొంగ మాటలు మాట్లాడి రైతులను తప్పుదారి పట్టించే ధోరణి మానుకో కపోతే భవిష్యత్తులో రాజకీయంగా రాణించడం కష్టమని హెచ్చరించారు. వారందరూ బహిరంగ చర్చకు కూర్చోవా లని, సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తిరుపతి నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, గౌరవెల్లి మాజీ ఎంపీటీసీ శ్రీ నివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్, పాల్గొన్నారు.

ముందస్తుగా పాఠశాలలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు





నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాల రంగాధంపల్లి బ్రాంచిలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు గోపిక, కృష్ణుల వేషధారణతో ఆకర్షించారు. వేడుకల్లో సాంస్కృతిక నృత్యాలు, ఉట్టికొట్టడం, జన్మాష్టమి ప్రత్యేక నాటకీయ ప్రదర్శనలతో వేడుకలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజియమ్ మధు, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ప్రైమరీ కో -ఆర్డినేటర్ మహలక్ష్మి, ప్రీప్రైమరీ కో- ఆర్డినేటర్ సరిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

టైని లార్నర్స్ ప్లే పాఠశాలలో...

చిన్నారి పిల్లలు రాధాకృష్ణ వేషాలతో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టడం, కోలాటలు ఆడుతూ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు చిన్నప్పటి నుండే సాంప్రదాయాలను నేర్పటం మా ప్రత్యేకత అని టైని లార్నర్స్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ నాయిని భవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాడ్యులస్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు...

సిద్దిపేటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మాడ్యులస్ పాఠశాలలో కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని,గోపిక, రాధ వేషధారణలతో అలంకరించుకొని భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణుడి లీలామృతాన్ని గూర్చిన పాటలపై నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకతీయలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు...

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు కృష్ణుడు, గోపికల, వేషధారణాలు అందంగా ముస్తాబై ఔరా అనిపించి, అబ్బురపరిచారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నృత్యాలతో చేసి, ఉట్టి కొడు తూ. ఆబాల గోపాలాన్ని తలపించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడె ంట్, పాఠశాల కరస్పాండెంట్ జగ్గ మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులను చిన్ననాటి నుంచి ఆధ్యా త్మిక భావాలను పెంపొందిస్తూ, తల్లిదండ్రుల పట్ల, పెద్దలపట్ల ,సేవానిరతిని కలిగేటట్లు చేయడం ప్రతి ఉపాధ్యాయుని బాధ్యత అని తెలిపారు. ఈ కార్య క్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని స్వామి వివేకానంద ప్రయివేట్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థినులు రాధా కృష్ణుని వేషధారణలో పాఠశాలలో ఆకర్షణగా దర్శనమిచ్చారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రాథమిక పాఠశాల భూంపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు అక్బర్ పేట- భూంపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో.కృష్ణాష్టమిని పురస్కరించుకొని పిల్లలు కృష్ణుడు, గోపికలు వేషాధారణతో ముస్తాబు అయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉట్టి కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గౌతమి ప్రధానోపాధ్యాయులు కిషన్ ఉపాధ్యాయులు, ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి విద్యాలయంలో

గోకుల కృష్ణ గోపాల కృష్ణ అంటూ గోకుల అష్టమి కార్యక్రమాన్ని మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని భాగ్యలక్ష్మి విద్యాలయంలో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాంటెడ్ నరసయ్య మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు ప్రతి విద్యార్థి ప్రతి విద్యార్థి ఉన్నత చదువు చదవాలని సూచించారు. విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషాలు వేస్తూ అల్లరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపిక, కృష్ణ వేషధారులు, 15 రకాల నృత్యాలు చేశారు. విద్యార్థులు కోలాటం ఆటలతో విద్యార్థులు , ఉపాధ్యాయినిలు అలరించారు. తగ్గాఫర్" ఆట ఆడించి , ఉట్టికొట్టించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగరవేని రవి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ తూఫ్రాన్ రోడ్ గల సెయింట్ పీటర్స్ పాఠశాలలో శనివారం రోజు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. దీనికి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ ఫీలిక్స్ రజని కరస్పాండెంట్ సేవియర్ ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నపిల్లలు గోపి కృష్ణ వేషంలో చాలా ఆకట్టుకున్నాయి అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సినటువంటి బాధ్యత మన మీదనే ఉందని విద్యతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రోత్సహించడం చాలా అవసరమని తెలియజేశారు. అదేవిధంగా ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులతో ఉట్టి కొట్టించడం సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించిన విధానం చాలా సంతోష ంగా ఉందని అన్నారు. గోపికలుగా కృష్ణులుగా వేషధారణ ధరించిన విద్యార్థులను చూస్తే చాలా ఆనందం వేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్లు పిఈటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సింగాటం ప్రాథమిక పాఠశాలలో

గజ్వేల్ మండలంలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. దీనికి ఉన్నత పాఠశాల పీజీ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సినటువంటి బాధ్యత మన మీదనే ఉందని విద్యతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రోత్సహించడం చాలా అవసరమని తెలియజేశారు. అదేవిధంగా ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులతో ఉట్టి కొట్టించడం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విధానం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గోపికలుగా కృష్ణులుగా వేషధారణ ధరించిన విద్యార్థులను చూస్తే చాలా ఆనందం వేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు కుకునూరి శేఖర్, యశోద కృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల ద మాస్టర్ మైండ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. 60 మంచి చిన్నారులు గోపికలుగా కృష్ణులుగా వేషధారణలో వచ్చారు. విద్యార్థుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. అనంతరం కృష్ణుని గొప్పదనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీకిరణ్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ నర్సింలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

కృష్ణాష్టమి సందర్భంగా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో చతుర్వేద టాలెంట్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు, దేవకి ఎనిమిదో గర్భంగా, శ్రావణమాసము కృష్ణ పక్షం అష్టమి తిథి రోజు, కంసుడి చెరసాలలో, జన్మించాడు., పాండవులకు, కౌరవులకు యుద్ధంలో పాండవుల వెనుక ఉండి గెలిపించిన శ్రీకృష్ణుడు అలాంటి దేవుడుని జన్మదిన వేడుకలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు కృష్ణుడి వేశాధారణ, రాధామ్మ గోపికలు వేశాధారణలో నృత్యాలు కనులపండగల నిర్వహిం చుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థుల నాట్యాలు ఆకాటుకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

- రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి



నవతెలంగాణ -రాయపోల్

మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగడమే కాకుండా చట్టం ప్రకారం శిక్షించబడతారని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. శనివారం మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు గజ్వేల్ అదనపు కోర్టు ఒకరోజు జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధించింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాయపోల్ పోలీస్ సిబ్బందితో గత కొన్ని రోజుల రాయపోల్ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేయగా రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన గజ్వేల్ స్వామి, తొగుట మండల కేంద్రానికి చెందిన అకారం రాజలింగం మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు వచ్చిందన్నారు. వారిని శనివారం గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి ఇద్దరి వ్యక్తులకు ఒక రోజు జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించే వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

- ఊర కుక్కలతో ప్రభుత్వం పై దాడి
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ తన పదవికి రాజీనామా చెయ్యాలని లేని ఎడల గజ్వేల్ పట్టణానికి వచ్చి గజ్వేల్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు గజ్వేల్ కి రాలేదు అయినా గజ్వేల్ ప్రజలు నిన్ను గెలిపించారు. ఇప్పుడైనా గజ్వేల్ కి రా లేకపోతే రాజీనామాను చెయ్యి అని డిమాండ్ చేశారు. నీ పక్కకు ఉన్న నాలుగు ఊర కుక్కలను రోడ్డుపైకి వదిలి ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రయత్నంలో మానుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా ఉండి గజ్వేల్ కు 5వేల ఇండ్లు ఇస్తా అన్నావ్ ఒక ఇల్లు అయినా కట్టించావా రెండు సార్లు ముఖ్యమంత్రి వుండి గజ్వేల్ కి ఏం చేసినట్లు మీ అల్లుడు హరీశ్ రావు గజ్వేల్‌ను సర్వనాశనం చేశారు. హరీష్ రావు రింగ్రోడ్డు, గజ్వేల్ కోట మైసమ్మ రోడ్డు పూర్తి కాకుండా చేసింది కూడా ఆయనే అని విమర్శించారు. ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డు దుస్థితికి కారణం హరీశ్ రావు ఆపై ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. 1250 ఇండ్లు నిర్మించి మల్లన్న సాగర్ నిర్వాసితులకు గజ్వేల్ నిరుపేదలకు మధ్య విభేదాలు సృష్టించి ఫామ్‌లో నిద్రపోతున్నావని విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కట్టుకొని ఊర కుక్కలకు అప్పజెప్పావు రోడ్డుపై ప్రభుత్వంపై ఆ కుక్కలు నోరు పారేసుకుంటున్నాయని మండిపడ్డారు. కేసీఆర్ కు చేతకాకపోతే రాజీనామా చేస్తే మరో ఎమ్మెల్యే వచ్చి గజ్వేల్ ప్రజల సమస్యలను పట్టించుకుంటారని ఏదైనా ఒక నిర్ణయం కేసీఆర్ తీసుకోవాలని నర్సారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, రాష్ట్ర నాయకులు సర్దార్ ఖాన్, నాయకులు రంగారెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై లైంగికదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-గజ్వేల్

కోల్కతాలో జరిగిన జూనియర్ డాక్టర్ పై అత్యాచారం దేశంలోనే విద్యార్థులు డాక్టర్లు షాక్‌కి గజ్వేల్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ అన్నారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజు కాకుండానే సిద్దిపేటలో మూడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు అమ్మాయిల పైన జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ మెడికల్ కాలేజ్ లోని ఒక ట్రైనీ జూనియర్ డాక్టర్కు కాలేజీలోనే భద్రత లేకుంటే మరి ఎక్కడ ఉంటుందని ప్రశ్నిస్తున్న విద్యార్థులు ఆ అమ్మాయి అత్యాచారం చేసిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ అన్నారు. నైట్ డ్యూటీ లో ఉన్న వైద్యురాలి మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున సెమినార్ హాల్లో కనిపించింది అన్నారు. ఆ మృతదేహాన్ని పోస్టుమార్టం చేయగా ఆ రిపోర్టులో ఆమె పెదవులు, గొంతు,ముఖంపై గాయాలు ఉండటమే కాకుండా కళ్ళ నుంచి నోరు ప్రైవేట్ భాగాలలో నుంచి రక్తస్రావం అయినట్టు పోస్టుమార్టం రిపోర్ట్ లో తేలిందన్నారు. ఈ కేస్ ని సీబీఐ కి అప్పజెప్పి వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేసి, నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. అట్లాగే సిద్దిపేటలో జరిగిన మూడేళ్ల బాలికపై అత్యాచారం జరిగి మూడు రోజులు అయినప్పటికీ నిందితుల్ని శిక్షించలేదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ సెక్రెటరీ కోనేరు ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, నాయకులు లోకేష్, ప్రవీణ్ , వంశీ , జగ్గారి భాను పాల్గొనడం జరిగింది.

మూడు టన్నుల పీడీఎస్ రైస్ పట్టివేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామ బస్టాండ్ వద్ద మూడు టన్నుల పీడీఎస్ రైస్‌ను పట్టుకున్నట్లు రాజగోపాల్ పేట ఎస్ఐ ఎం.డి.ఆసీఫ్ తెలిపారు. శనివారం ఉదయం తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న నాగరాజుపల్లి గ్రామ బస్టాండ్ వద్ద టీజీ 03 టీ 0274 ఆటో లో దాదాపు మూడు టన్నుల పీడీఎస్ రైస్ ను పట్టుకున్నట్లు చెప్పారు. హన్మకొండ కి చెందిన భూక్య గణేష్, భూక్య తరుణ్ కుమార్, మాడోతూ రవికుమార్ లు కలిసి అక్రమంగా సిద్దిపేట కు తరలిస్తుండగా పట్టుకొని విచారి ంచామన్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశామన్నారు

బస్సులో పోగొట్టుకున్న నగలు, నగదు అందజేత



- కండక్టర్ నిజాయితీ పట్ల ప్రశంసలు

నవతెలంగాణ -దుబ్బాక

బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ తన పర్సు పోగొట్టుకోగా అందులో ఉన్న నగలు, నగదును ఆ మహిళకు అందజేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. దుబ్బాక బస్సు డిపోకు చెందిన కండక్టర్ ఏ.దేవమ్మ. బస్సు డిపో ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పీ.లింగం గౌడ్, స్థానికులు తెలిపిన వివరాలు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 8 వ వార్డుకు చెందిన సంఘని రాజమణి అనే మహిళా ప్రయాణీకురాలు ఈనెల 23న ఉదయం దుబ్బాక బస్టాండ్‌లో కామారెడ్డి వెళ్లే బస్సు ఎక్కింది. కామారెడ్డి జిల్లా బీబీపేటలో బస్సు దిగింది. పండ్లు కొనుక్కుని డబ్బులను ఇద్దామని చూసేసరికి పర్సు కనిపించలేదు. బస్సులో తన పర్సు పోగొట్టుకున్నానని గమనించి వెంటనే ఓ ఆటోలో ఆ బస్సును వెంబడించి ఆపింది. కండక్టర్ దేవమ్మకు విషయం తెలుపగా బస్సులో ప్రయాణిస్తున్న ఓ ఆర్టీసీ ఉద్యోగికి దొరికిన పర్సును తనకు ఇచ్చారని చెప్పింది. ఆ పర్సును దుబ్బాక బస్సు డిపోలో అందజేస్తామని అక్కడికి వచ్చి తీసుకోవాలని కోరారు. ఆ ప్రయాణికురాలి టికెట్, చిరునామా, బంగారం కొన్న షాపు, తదితర వివరాలను నిర్ధారించుకున్న అనంతరం శనివారం బస్సు డిపోలో కండక్టర్ దేవమ్మ తో కలిసి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పీ.లింగం గౌడ్ చేతుల మీదుగా బాధిత ప్రయాణికురాలు రాజమణికి మూడున్నర తులాల బంగారు గొలుసును, రూ.2500 నగదును అందజేశారు. ఈ సందర్భంగా కండక్టర్ దేవమ్మ నిజాయితీని ప్రశంసిస్తూ దేవమ్మ లింగం గౌడ్‌లను శాలువాలతో సన్మానించారు. వారి వెంట కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మెట ఏసురెడ్డి, ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ గార్డ్ ఆర్.నందం పలువురున్నారు.

రైతుల ప్రయోజనాలకే నూతన ఆర్ఓఆర్ చట్టం

- ఐఈఎస్ఎన్‌డి మనోజ్, అసిస్టెంట్ కలెక్టర్
- నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024 పై కలెక్టరేట్‌లో చర్చ వేదిక



నవతెలంగాణ-సంగారెడ్డి

రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ఆర్.ఓ.ఆర్ 20 24 చట్టాన్ని తీసుకువస్తున్నదని ఐఈఎస్ఎస్‌డి మనోజ్, అసిస్టెంట్ కలెక్టర్ (యుటి) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచనల ప్రకారం ధరణి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన రెవెన్యూ చట్టం–2024 ముసాయిదాపై వివిధ వర్గాల వారి అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా శనివారం సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్ఓఆర్ 20 24 చట్టంపై చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు హాజరై నూతన రెవెన్యూ చట్టంలోని ముసాయిదా అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మనోజ్ ఐఏఎస్ మాట్లాడుతూ.. చర్చా వేదిక ద్వారా వెల్లడైన అందరి అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.ప్రభుత్వం ఇప్పటికే నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు–2024 పై ప్రజల నుంచి సీసీఎల్ఏ వెబ్సైట్ ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారి అభిప్రాయాలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు సైతం తమ దైనందిన విధుల నిర్వహణ సందర్భంగా గమనించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని సూచించారు. ఈ సందర్భంగా నూతన ముసాయిదా చట్టంలోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డిఆర్ఓ పద్మజారాణి వివరించారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూ సంబంధిత అంశాలతో కూడిన సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసి, రెవిన్యూ అధికారులకు అప్పిలేట్ అథారిటీ అధికారం కల్పించాలని కోరారు. చిన్నసన్నకారు రైతులకు లబ్ది చేకూరేలా, సత్వరమే వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా నూతన చట్టం దోహదపడాలని ఆకాంక్షిస్తూ, ఈ దిశగా అధికారులందరూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తపర్చారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వం రూపొందించిన నూతన ముసాయిదా చట్టాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే క్షేత్రస్థాయిలో చట్టాల అమలు పకడ్బందీగా జరగాల్సిన అవసరం ఉందని రైతులు, రైతు సంఘాల నాయకులు,రెవెన్యూ నిపుణులు,రిటైర్డ్ ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. చర్చా వేదికలో ఆర్డిఓ రాజు, తాసిల్దారులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి దయ అందరిపై ఉండాలి



- ప్రత్యేక పూజలు చేసిన కత్తి కార్తిక

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ శనివారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గ ప్రజలపై అమ్మవారి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని, పాడి పంటలతో ప్రతి ఇంట సంతోషంతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దయ ఉంటే సకల సౌభాగ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పంజా సత్యనారాయణ అన్న కుమార్తె శ్రీజ –ప్రశాంత్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వారి వెంట దేవాలయ చైర్మన్ తాళ్ల మల్లారెడ్డి, పూజారి యాదారం నాగరాజు, లత, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, జర్నలిస్ట్ ఆడారం భాస్కర్ గౌడ్, పంజా మల్లేశం, తదితరులున్నారు.

వ్యవసాయ పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



నవతెలంగాణ-చౌటకూర్

చౌటకూర్, ఇసోజీపేట గ్రామాల్లోని వ్యవసాయ పొలాలను శాస్త్రవేత్తల బందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా చౌటకూర్ రైతు జనార్దన్ వ్యవసాయ క్షేత్రంలోని వరి పంటను పరిశీలించి.. కాండం తొలిచే పురుగు, ఆకుముడుతను శాస్త్రవేత్తలు గమనించారు. కాగా దాని నివారణకు క్లోరన్ ట్రానిలిప్రోల్ 0.3 మిల్లీలీటర్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అదే విధంగా గట్లపై గడ్డి జాతి మొక్కలు లేకుండా చేయాలని.. తద్వారా అగ్గి తెగులు సంక్రమించకుండా ఉంటుందన్నారు. రైతు జాఫర్ పత్తి క్షేత్రంలో రసం పీల్చే పురుగులు అనగా పచ్చ దోమ, తెల్ల దోమ, పేను బంక, తామర పురుగు గమనించినట్టు వారు తెలిపారు. దాని నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీటర్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా కంది పంటలో గొడ్డు తెగులు,నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుందని దీని నివారణకు స్పైరో మెసిఫెన్ 1 మి.లీ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ, సరిత గారు, తోర్నాల వ్యవసాయ కేంద్రం నుంచి శ్రీజ, శ్వేత శాస్త్రవేత్తలు వైపి శ్రీకాంత్, రావేస్, ఇసోజీపేట, చౌటకూర్ విద్యార్థులు, చౌటకూర్ మండల వ్యవసాయ అధికారిని ప్రవీణ, రైతులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా అవసరం మేరకు వినియోగించాలి

- నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన
- హుస్నాబాద్ సీఐ కె.శ్రీనివాస్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సోషల్ మీడియాను అవసరానికి మించి వినియోగించి ఇబ్బందులకు గురికా వద్దని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం హుస్నాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నూతన చట్టాలు, మహిళ రక్షణ చట్టాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అంటే భయము భక్తి ఉండాలని, కుటుంబ సమస్యలను చదువుతో ముడి పెట్టవద్దన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుందన్నారు. సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దన్నారు. ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్లపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వెంకటయ్య, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, మహిళా కానిస్టేబుల్లు స్వప్న ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పల్లవి మోడల్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ పివి రమణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పివి రమణ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యాతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా సాంస్కృతిక,స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

జడ్పీహెచ్ఎస్ వెంకటాయపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు పి.శారద మాట్లాడు తూ పాఠశాలలోని విద్యార్థులు తో శ్రీకృష్ణ గోపికలుగా విద్యారు లతో కార్యక్రమాలు చేపట్టామ న్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందం జలో ఉండేట్లుగా పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నామన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాలలో చేసిన కార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను అలరించాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సిద్దిరాములు, శివకుమార్,వసుధ, రతన్,పద్మ మల్లిక, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

సిద్దిపేటకు చేరుకున్న పాదయాత్ర



నవతెలంగాణ - సిద్దిపేట

తాము నివసిస్తున్న మండలంలో రోడ్లు బాగాలేక అనేక అవస్థలు, యాక్సిడెంట్లలో మరణాలు, చదువుకు దూరమైతున్న పేద ఆదివాసి కుటుంబాల విద్యార్థుల కోసం మనసు చలించి, ఆదివాసి ఉద్యమ నాయకుడు, మహాత్మా గాంధీ వేషధారణలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాని మండలంలోని రామాలయం నుంచి ప్రజా భవన్ వరకు పాదయాత్రకు సిద్ధమై, బయలుదేరాడు పెందోర్ ధర్మ. గత 20 ఏళ్లుగా ఈ మండలానికి చెందిన వారే ఎమ్మెల్యేలుగా పదవులు అనుభవించారు. కానీ రోడ్ల నిర్మాణం జరగకపోవడంతో 325 కిలోమీటర్ల మహా పాదయాత్ర స్వతంత్రం వచ్చిన దినమైన ఆగస్టు 15న ప్రారంభించాడు. గత 8 రోజులుగా నడుస్తూ సుమారు 250 కిలోమీటర్లు దూరమైన సిద్దిపేటకు శనివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ..ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మాణం కోసం,సాగర్ (చెల్మల ప్రాజెక్ట్) ప్రాజెక్ట్ కాలువల మరమ్మత్తులు కోసం, పోడు భూముల పట్టాల కోసం, కొన్ని ప్రాంతాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం మా సమస్యల పరిష్కరించాలన్నాడు.



పాదయాత్రగా ఆదివాసి ఉద్యమకారుడు ధర్మ పాదయాత్రకు సంఘీభావం తెలిపినట్లు తెలంగాణ జన సమితి జిల్లా కో కన్వీనర్ అందె ప్రవీణ్ తెలిపారు. శనివారం అందె ప్రవీణ్ మాట్లాడుతూ..గాంధీ వేషంలో, రోడ్లు మార్గన పాదయాత్ర గా బయలుదేరి, సిద్దిపేట కి చేరుకున్నారని, రోడ్డు మార్గం లేనందువల్ల ఆదివాసి బిడ్డలు పై చదువులు చదువుకోలేక దూరమవుతున్నారని, ఆదివాసి ప్రజలు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులకు గురవుతున్నారని, కొంతమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా యూత్ అధ్యక్షులు కిసరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

డాన్ బాస్కో హైస్కూల్‌లో కష్టాష్టమి వేడుకలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామంలో గల డాన్ బాస్కో హై స్కూల్‌లో కష్టాష్టమి వేడుకలను శనివారం నిర్వహించారు. చిన్నారులు కష్ణుడి, గోపికల వేషధారణలో సందడిగా కనిపించారు.చిన్నారుల ఆటపాటలు, కోలాటాలతో ఈ వేడుక సంబరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

